VISALAANDHRA VIJAYAWADA Phone No. 374

4 పేజీలు ఒక అణా రిజిష్టర్డు నెం A 193

విశాలాంధ్ర

సంపుటి 4 ★ విజయవాడ: శుక్రవారం ఏప్రిల్ 6; 1956 ★ సంచిక 376

పెద్ద పరిశ్రమలను కేంద్ర ప్రభుత్వమే నిర్వహించాలి

ప్లానింగ్ కమిషన్ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

పబ్లిక్ రంగంలో ఎక్కువ పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం అవసరమయ్యే పెద్ద పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వాలు కాకుండా కేంద్ర ప్రభుత్వమే నిర్వహించాలని ప్లానింగ్ కమిషన్ నిర్ణయించినట్లు లోకసభలో ఇరిగేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ మాలే తెలియజేశారు.

హీరాకుడ్‌వద్ద అల్యూమినియం ఫ్యాక్టరీ నిర్మాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

హీరాకుడ్‌వద్ద నిర్మించబడే అల్యూమినియం ఫ్యాక్టరీకి వీడాకి 10 వేల టన్నుల అల్యూమినియం ఉత్పత్తిచేయడానికి ప్రణాళిక రచించబడుతుందని పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో లోకసభలో తెలియజేశారు.

విశాలాంధ్ర రాష్ట్రానికి ఏగువ శాసనసభ అనవసరం

ఆంధ్ర శాసనసభలో ప్రభుత్వ తీర్మానానికి ప్రతిపక్ష సభ్యుల సవరణ

మండల సంఘాలను రద్దు చేయాలనికూడా ప్రతిపాదన

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, ఏప్రిల్ 5

ఆంధ్ర - తెలంగాణా రాష్ట్రాలకి ఎగువ శాసనసభ అనవసరమనీ, మండల సంఘాలను రద్దుచేయాలనీ ప్రతిపక్ష సభ్యులు ఆంధ్ర శాసనసభలో ముఖ్యమంత్రి రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లుపై ప్రవేశపెట్టిన తీర్మానానికి సవరణలు ప్రతిపాదించారు.

ఈ సవరణలను శ్రీ యుతులు సంజీవరెడ్డి, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, వెల్లంకి విశ్వేశ్వరరావు, జి. యల్లమందారెడ్డి గార్లు ఉమ్మడిగా ప్రతిపాదించారు. వీరు ప్రతిపాదించిన సవరణలలో ఇంకా ఈక్రింది అంశాలున్నాయి.

రాష్ట్రశాసనసభలో ప్రతి రాష్ట్రానికి 20 స్థానాలు వుండాలి. ఆన్ని రాష్ట్రాలకు సమాన స్థానాలుండాలి.

కొత్త రాష్ట్రంలో తెలంగాణా శాసనసభ్యుల జీవితకాలం యెప్పుడు ప్రారంభమవుతుందో, ఆంధ్ర శాసనసభ్యుల జీవితంకూడా అప్పుడే ప్రారంభమయినట్లుగా పరిగణించాలి.

సరిహద్దుల పరిష్కారం

ఆంధ్ర, మద్రాసు, మైసూర్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బిసిస్సా రాష్ట్రాలలో సరిహద్దుల సమస్యలు పరిష్కరించడానికి ఒక సరిహద్దు నిర్ణాయక సంఘాన్ని నియమించాలి. సరిహద్దుల పరిష్కారానికి గ్రామాన్ని, భూభాగాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలి. 1951 జనాభాలెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలి. అవి సరిగ్గా లేవని భావించితే 1931 నాటి లెక్కలను ఆధారంగా తీసుకోవాలి. మైనారిటీ భాషలవారికి వారి మాతృభాషలలో ప్రాథమిక, సెకండరీవిద్య వుండాలి. బొంబాయినగరాన్ని మహారాష్ట్రంలో వేయాలి.

ఇతర తెలుగు ప్రాంతాలు

రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లులో మొదటి భాగంలో 3 వ నిబంధనలోని 'షష్ఠ' అనే ఉప నిబంధనకు యీ సవరణ చేర్చాలి.

కోలాబుజిల్లాలో బంగారుపేట, మాలూరు, రోబార్టు సోబ్బుపేట్టుసగరము నామా మిగతా జిల్లానంటిటీని, తుమకూర్ జిల్లాలోని పావుగడ తాలూకాను ఆంధ్ర-తెలంగాణాలోచేర్చాలి. నాందేడ్ జిల్లాలోని ముధోల్ తాలూకానూ, చాందా జిల్లాలోని సిరికుండ తాలూకానూ, బస్తర్ జిల్లాలోని కుంట, ఎంచేళ్ళ, ఆసంతి ఘర్, బిజాపూర్ తాలూకాలను, ఎంగాం జిల్లాలోని పల్లాకొమిడి తాలూకానూ, కోరాపుట్టి జిల్లాలోని మల్కాగిరి పిర్కాను ఆంధ్ర-తెలంగాణా రాష్ట్రంలో చేర్చాలి.

నూజవీడు సంస్థానంలో ఆదిలాబాదు జిల్లా అస్సంబోస్లి కిన్వట్, రాజురా తాలూకాలు మనకే అని చేర్చాలి.

బొంబాయి నగరాన్ని కూర్చి ఆంధ్ర - తెలంగాణా ప్రాంతానికి

లక్ష్మీకాన్యయ్యగారలు అధ్యక్షవర్గంగా ఎన్నుకోబడ్డారు.

ఎనిమిది, మహాసభ నిబంధనలు ముక్కుగుమని నిర్ణయించబడిన తర్వాత సభ మధ్యాహ్నం 2 వాయిదా పడింది.

నేడు ఉదయం 9 గంటలకు శ్రీ మూడునేని బసవపున్నయ్య, కొయ్యూరు గోపాలరావుగారలు, సైదాబాదు నుంచి శాసనసభ్యులు శ్రీదేశాపాండే, ఫ్లోరిడా, [illegible] సెండెం వాసుదేవ మున్నగువారు వచ్చారు. వీరే ఉదయంనాటి ప్రతినిధులు సంఖ్య 150 కి చేరింది.

తుంగభద్ర ఎగువకాల్వ

నీటి పంపకాన్ని గూర్చి మైసూరుతో త్వరలో సంప్రదింపులు జరుగుతాయని శాసనసభలో శ్రీ సంజీవరెడ్డి వివరణ

కర్నూలు, ఏప్రిల్ 5

తుంగభద్ర ఎగువకాల్వను గురించి కేంద్రం మైసూరు ప్రభుత్వంతో త్వరలోనే సంప్రదింపులు జరుపుతుందని ఆశిస్తున్నామని ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డి నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

ఎగువ కాల్వపని త్వరలోనే ప్రారంభమవుతుందని ఆశిస్తున్నామన్నారు.

తుంగభద్ర ఎగువకాల్వ పూర్తవు 122 మైళ్ళే 7 భాగాలుగుం. దానిశాఖల పొడవు 234 మైళ్ళు వుంటుందని సంజీవరెడ్డిగారు తెలియజేశారు.

కర్నూలుజిల్లాలో 25 వేల 5 వందల ఎకరాలూ, కడపజిల్లాలో 1 లక్షా 41 వేల 205 ఎకరాలూ, అనంతపురం జిల్లాలో 1 లక్షా 46 వేల 500 ఎకరాలూ ఎగువ కాల్వక్రింద సాగవుతాయన్నారు.

కడిరి, ధర్మవరం తాలూకాలలో అదనంగా సాగుచేసుకోడానికి వీలు పడదా అని శ్రీ యుతులు చల్లా సుబ్బారాయుడు, కె. వేమారెడ్డిగార్లడిగిన ఉపప్రశ్నకు ఉపముఖ్యమంత్రి సమాధానమిస్తూ, తుంగభద్ర ఎగువ కాల్వ నీటిని అన్ని జిల్లాలకూ న్యాయంగా పంచాలనేది ప్రభుత్వ ఉద్దేశమనీ, యిప్పుడిచ్చిన నీటితోనే అనంతపురం జిల్లాలో ఎక్కువ భూమిని సాగులోకి తేవడం సాధ్యపడుతుందనీ అన్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారింకా యిలా చెప్పారు:

నీటి విభాగాన్ని గూర్చి మైసూరుతో యింకా ఒడంబడిక కుదరలేదు. నీటి విభాగాన్ని గూర్చి కేంద్రం మైసూరుతో వెంటనే సంప్రదింపులు ప్రారంభించాలి. బళ్ళారి జిల్లాలో 80 వేల ఎకరాల సాగుకు అవసరమైన నీటిని మిగతా ఎగువ కాల్వలోని మిగతా నీటివంతెట్టినీ ఆంధ్రప్రాంతానికే యివ్వాలని మనం కోరుతున్నాం. కాని మైసూరు ప్రభుత్వం కనీసం నీరు తమకే కావాలంటున్నది. కేంద్రం మన ప్రభుత్వం సమర్పించిన పథకాన్ని ఆమోదించింది. అది చక్కగా వున్నదని చెప్పింది.

తుంగభద్ర ప్రాజెక్టు హెడ్ వర్క్సునకద్ద పని ప్రారంభించగానే గండి, తాడిపత్రి, ఉరవకొండలలో సబ్ డివిజన్లు యేర్పాటుచేసి కాలవలపని ప్రారంభిస్తాం.

(మిగతా 2 వ పేజీలో)

నందిగామలో ప్రభుత్వ రుణాల వసూళ్లు

శాసనసభలో శ్రీ పిల్లలమర్రి వాయిదా తీర్మానం

కర్నూలు, ఏప్రిల్ 4

నందిగామ తాలూకాలో స్థిర సాయిదారులకు ప్రభుత్వం యిచ్చిన రుణాల నిమిత్తం వసూళ్ళను గూర్చి ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఆంధ్ర శాసన సభలో ఒక వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ప్రభుత్వం ఇచ్చినరుణాలను చెండు వాయిదాలలో వసూలు చేయాల్సి వుండగా అధికారులు ఒకేవాయిదాలో వసూలుచేస్తున్నారు. అంతేకాకుండా, అప్పులమీద నూటికి 6-1/4 వంతులు కట్టడికూడ వసూలుచేస్తున్నారు. జక్తేలు జబ్తుపుతున్నారు. ఈ అత్యవసర పరిస్థితిని చర్చించడానికి శాసనసభను వాయిదాచేయాలని కోరారు.

బాకీలు పెరిగినప్పుడు తీర్చాల్సి వుంటుంది గనుక యీ విషయాన్ని చర్చించవసరంలేదని స్పీకర్ తీర్మానాన్ని త్రోసిపుచ్చారు. (వి. వి.)

దేశీయ వైద్యం - ప్రభుత్వ విధానం

లోకసభలో కాంగ్రెసు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

దేశీయ వైద్యంపట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరిని నేడు లోక్‌సభలో కాంగ్రెసు సభ్యులు తీవ్రంగా విమర్శించారు. ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ వాదనను సమర్థిస్తూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ చెలికాని రామారావు గారు ప్రసంగించారు.

వైద్యశాఖ పద్దుమీద నేడు తిరిగి చర్చ ప్రారంభమైనప్పుడు కాంగ్రెసు సభ్యులు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్, ఆర్. వి. ధులేకర్, కర్నల్ సైదీ ఆరోగ్యమంత్రిని విమర్శిస్తూ ప్రసంగించారు. ఆరోగ్యమంత్రి గాంధీజీ సహచరి అయివుండి కూడా అలోపతీని అభిమానిస్తూ ఆయుర్వేదం పై శీతకన్ను వేయడం శోచనీయమని అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ చెలికాని రామారావుగారు మాట్లాడుతూ, ఆధునిక విజ్ఞానశాస్త్రం బాగా పెంపొందిన ఈయుగంలో కాలపరీక్షలను పట్టుకొని కూర్చోవడం అభిలషణీయం కాదన్నారు. ఆయుర్వేదాభిమానం పేరుతో కొందరు తెలియని వైద్యాలను ప్రోత్సహించడం ప్రమాదకరమన్నారు.

చర్చకు మంత్రిసమాధానం ఇస్తూ, ప్రభుత్వం ఏవైద్యవిధానంమీదాపక్షపాతం చూపడంలేదనీ, ఆయుర్వేద, యూనానీ, ప్రకృతివైద్యాలఅభివృద్ధికి ప్రభుత్వం అనేక పనులు చేసిందనీ శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ చెప్పారు. కాగా తెలిసీ తెలియని వైద్యాలను మాత్రం ప్రభుత్వం ప్రోత్సహించదన్నారు.

అనంతరం సభ వాయిదా పడ్డదాకా ఆమోదించారు.

గృహనిర్మాణ శాఖా పద్దుపై చర్చ పూర్తికాకముందే సభ వాయిదా పడింది.

నర్సు సంక్షేమంలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఆనందన్ నంబియారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఉద్యోగులకు తిరుగుబాటు చూపడంజేసి, "మొగల్ గార్డెన్స్"లో పనిచేస్తున్న తోటకుంచలుముని రాష్ట్రపతి కల్పించే పదవుల కన్నాకి సార్థకంగా చూస్తున్నారని విమర్శించారు.

రాష్ట్రాల బిల్లును మధ్యప్రదేశ్ శాసనసభ ఆమోదించింది.

ధరలపెరుగుదలగురించి ప్రజావసర తీర్మానం

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారిచే ప్రతిపాదన

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, ఏప్రిల్ 5

రాష్ట్రంలో ధాన్యం ధరల పెరుగుదలను గురించి మంత్రివర్గంవృష్టికి తెచ్చే నిమిత్తం శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు ఈవేళ ఆంధ్ర శాసనసభలో ప్రజావసర తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

దీనిపై ముఖ్యమంత్రి శ్రీ గోపాల రెడ్డిగారు మాట్లాడుతూ, ధాన్యం ధరల పెరుగుదల తాత్కాలికం మాత్రమే అన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ప్రసంగిస్తూ, ఇప్పటికే ధరలు పెరిగిపోయాయన్నారు. రుణగ్రస్త విధానంవల్లఈసమస్యనిపరిష్కరించవచ్చన్నారు. ఈ పరిస్థితి తాత్కాలికంగానే కాదు. శాశ్వతంగాకూడా వుంటుందన్నారు. చౌకడిపోలు తెరచి, వేదలకు ధాన్యం అందించాలని కోరారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే ఈ విషయం ఆలోచించాలన్నారు.

ముఖ్యమంత్రి జవాబిస్తూ, కేంద్ర ప్రభుత్వం ధాన్యం నిల్వలను కొంతవిడుదల చేసిందని తెలియజేశారు. ఈ విషయమై కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నామని, ధాన్యం ధరలను అదుపులో పెట్టడానికై తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వెనుకబడ్డ ప్రాంతాల ఆస్పత్రులు

ప్రభుత్వం తీసుకోవాలని ఆంధ్ర అసెంబ్లీలో విజ్ఞప్తి

కర్నూలు, ఏప్రిల్ 4

వెనుకబడిన ప్రాంతాలలో వున్న ఆస్పత్రులను ప్రభుత్వం తీసుకోవాలని ఆంధ్ర అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎల్లమందారెడ్డి: పొదిలి, దర్శి వంటి ప్రాంతాలకు ఆస్పత్రులను ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలనే ప్రతిపాదన వుందా?

జవాబు: ఈ సంకల్పం ఆటువంటి ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ నేపుమయ్య: ఎన్ని ఆస్పత్రులు స్వాధీనం చేసుకోవాల్సి వున్నది? ఇంకా ఎన్ని స్వాధీనం చేసుకోవాల్సి?

జవాబు: 66 స్వాధీనం చేసుకోవాల్సి వున్నవి. ఈ సంవత్సరం ఆఖరులోగా 16 స్వాధీనం చేసుకోవాలనుకొన్నాం. కాని ఆర్థిక పరిస్థితుల్లో ఇరవైకి మించలేకపోయాం.

శ్రీ వాగిరెడ్డి: కనిగిరి వెనుకబడిన ప్రాంతాలలోని ఆస్పత్రులను తీసుకొంటారా?

జవాబు: పరిశీలిస్తాను.

శ్రీ లక్ష్మణరావు: ప్రజారోగ్యానికి సంబంధించిన ఈ విషయంలో నైనా ఆర్థిక దుస్థితిఅనే మాటను కట్టిపెట్టి, వీటిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తారా?

జవాబు: ఏ ముంగున్న పద్ధతుల ప్రకారం అనుమతించిన లెక్కవాటి మేరకు పరిస్థితి బాగుపడితే ఆలోచిస్తాము.

శ్రీ వేమయ్య: వెనుకబడిన ప్రాంతాల ఆస్పత్రులను ప్రభుత్వం తీసుకొంటారా?

జవాబు: లేదు.

1956 బడ్జెట్లును ఆమోదించారు.

తెలంగాణా కమ్యూనిస్టు పార్టీ ద్వితీయ మహాసభ

కరీంనగర్‌లో మృతవీరులకు జోహార్లు అర్పించడంతో ప్రారంభం

(విశాలాంధ్ర విలేఖరి)

కరీంనగరు, ఏప్రిల్ 4

తెలంగాణా కమ్యూనిస్టుపార్టీ ద్వితీయ మహాసభ కరీంనగరు పట్టణంలో నిన్న సాయంకాలం 5 గంటలకు ప్రత్యేకంగా నిర్మించిన పండిత్ శ్రీ్‌లో ప్రారంభమయింది.

మహాసభ ప్రతినిధులు ఉదయం 8 గంటలనుండే డోలు కేరింతలతో రాసాగారు. మహాసభ ప్రారంభమయ్యేసరికి వచ్చిన 150 మంది ప్రతినిధులలో తెలంగాణా ప్రముఖ నాయకులు శ్రీయుతులు బద్దం ఎల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, ఆరుట్ల సోదరులు తదితరులున్నారు.

నిన్న సాయంకాలానికే ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ప్రముఖ నాయకులు శ్రీయుతులు మద్దుకూరి చంద్రశేఖరరావు, తమ్మారెడ్డి సత్యనారాయణ, చలసాని వాసుదేవరావు, కంభంపాటి సత్యనారాయణగార్లు, కరీంనగరు మేజిస్ట్రీనుంచి బండ్రి రాజేశ్వరరావుగారు, కర్నూలునుంచి సుందరయ్యగారు పార్టీ మహాసభకు విచ్చేసారు.

మహాసభ ప్రారంభానికి ముందు నిన్న సాయంత్రం 5 గంటలకు శ్రీ సుందరయ్యగారు అమరపథకాన్ని ఎగురవేశారు. జండా వందనం తర్వాత సభాస్థలి ప్రక్కనే ప్రత్యేకంగా నిర్మించబడ్డ మృతవీరుల స్తూపం వద్దకు ప్రతినిధులంతా బారులు తీరి నడిచారు.

ఎర్రజండాను ఎగురవేస్తూ శ్రీ సుందరయ్యగారు, దాదాపు 40 సంవత్సరాలనుండి ఈ జండాక్రిందనే ప్రారంభమైన పోరాటాలు సాగించిన ఆంధ్రమితులందరూ ఈ జండాక్రింద నిలిచి పోరాడుతూ అసువులు బాసిన అమరవీరులకు జోహార్లు అర్పించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు.

ఆ తర్వాత మృతవీరులకు జోహార్లు ప్రకటిస్తూ ఎల్లారెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ప్రతినిధులంతా 2 నిముషాలు నిల్చొనిగా నిలబడి ఆమోదించారు.

మహాసభ నిర్వహణకు 9 మందితో సారథ్య సంఘాన్ని, ఏ గురితో అధ్యక్షవర్గం ఎన్నుకోబడింది.

ఆ తర్వాత మృతవీరులకు జోహార్లు ప్రకటిస్తూ ఎల్లారెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ప్రతినిధులంతా 2 నిముషాలు నిల్చొనిగా నిలబడి ఆమోదించారు.

మహాసభ నిర్వహణకు 9 మందితో సారథ్య సంఘాన్ని, ఏ గురితో అధ్యక్షవర్గం ఎన్నుకోబడింది.

ఆ తర్వాత మృతవీరులకు జోహార్లు ప్రకటిస్తూ ఎల్లారెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ప్రతినిధులంతా 2 నిముషాలు నిల్చొనిగా నిలబడి ఆమోదించారు.

ఆంధ్రప్రదేశ్‌లో

విజయవాడ: శ్రీ సరస్వతి
విజయనగరం: [illegible]
విశాఖపట్నం: నవనవ్యతీకిక్చర్ ప్యాలస్
అనకాపల్లి: రామకృష్ణకిక్చర్ ప్యాలస్
కాకినాడ: లక్ష్మీటాకీస్
రాజమండ్రి: జగన్నాయకీస్
ఏలూరు: [illegible]

కర్నూలు: సాయిబాబా
కడప: శ్రీ సరస్వతీ
నంద్యాల: రామమాస్టర్
అనంతపురం: శ్రీకాంత్
బళ్ళారి: రాయల్
సికింద్రాబాద్: సాగర్
సికింద్రాబాద్: ప్యారడైజ్
మార్కాపురం: [illegible]

1956 ఏప్రిల్ 6 శుక్రవారం
మన్మథనామ సంవత్సర
ఫాల్గుణ బహుళ
ఏకాదశి పూర్తి
శ్రవణం ఉ. 6-3

విశాలాంధ్ర

శుక్రవారం -4-56

ఫ్రెంచి ప్రధాని ప్రకటన

ఫ్రెంచి ప్రధాని మైమోలే ఒక అమెరికన్ వారపత్రిక విలేఖరితో ప్రసంగిస్తూ ఒక ముఖ్య ప్రకటన చేశారు. నిరాయుధీకరణపై అగ్రరాజ్యాలు మొట్టమొదటగా ఒప్పందానికి రావటం అవసరమని, అలాజరిగితే, జర్మనీ ఏకీకరణ సమస్యకూడా పరిష్కారం కాగలదని అన్నారు. ఆసియా మధ్యప్రాచ్య దేశాలన్నిటి లోనూ నేను జాతీయ స్వేచ్ఛ తిస్కారం పెల్లుబుకుతున్నది. దీనిని గుర్తించి నిరాకరించి, తమ సామ్రాజ్యవాద స్థానరాలను యథాతథంగా కాపాడుకోటానికి బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తున్నందువలననే, ఆ ప్రాంతాల ప్రజలందరూ, పాశ్చాత్య రాజ్యాలను ద్వేషిస్తున్నారు. సామ్రాజ్యవాదులు తమ విధానాలను మార్చుకోక 'ఇలానే నడిస్తే, ఓటమి ఖాయం' అని మోలే చెప్పిన వాక్యాలు వాస్తవం.

పై భావాలను, మోలే స్వయంగా ఎంతవరకూ ఆచరణలో పెడతారో చూడవలసి ఉంది. ఆల్జీరియాలో ఫ్రెంచి సామ్రాజ్యవాదులు ఇప్పటికీ దారుణమైన నిర్బంధ విధానాన్ని అనుసరిస్తూనే ఉన్నారు. ఆల్జీరియా ప్రజల స్వాతంత్ర్య వాంఛను నిరాకరిస్తున్నారు.

లండన్‌లో ప్రస్తుతం జరుగుతున్న నిరాయుధీకరణ చర్చలలో, సోవియట్ ఒక కొత్త ప్రతిపాదన చేసింది. ఇంతకు ముందు బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికన్ వర్గాలు చేస్తున్న ప్రతిపాదనలను కొన్నిటిని సోవియట్ ఆమోదించింది. ఈ సమావేశంలో ఫ్రెంచి ప్రతినిధి అవలంబించే వైఖరి ఇంతవరకూ స్పష్టంకాలేదు. ఫ్రెంచి ప్రధాని మోలే నేడు చేసిన ప్రకటనను అనుసరించి, ఫ్రెంచి ప్రతినిధి సోవియట్ ప్రతిపాదనలను బలపరచవలసి ఉంటుంది.

పై రెండు విషయాలపై ఫ్రెంచి ప్రభుత్వం తీసుకునే వైఖరి, మోలే ప్రకటనలోని చిత్తశుద్ధికి గీటురాయి కాగలదు.

ద్విభాషా రాష్ట్రాలపై మైసూరు ముఖ్యమంత్రి మోజు

కర్ణాటక కాంగ్రెసు అధ్యక్షుని విమర్శ

బొంబాయి, ఏప్రిల్ 4

ద్విభాషా రాష్ట్రాలు కావాలంటూ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య శాసన సభలో రాష్ట్రాల బిల్లుకు సవరణ ఎందుకు ప్రతిపాదించారో తనకు అర్థం అవడం లేదని కర్ణాటక కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ని. జె. ఆంజ్లీ నేడొక ప్రకటన చేశారు.

శ్రీ హనుమంతయ్య చేసిన ప్రతిపాదనను నేడు సభలో అత్యధిక సంఖ్యాకులు ఆమోదించారు.

హనుమంతయ్యగారు సవరణను ముఖ్యమంత్రి హోదాలో ప్రతిపాదించారా లేక సామాన్య సభ్యుని హోదాలో ప్రతిపాదించారా అని శ్రీ ఆంజ్లీ ప్రశ్నించారు. ఆయన తన ప్రతిపాదనలో ప్రతిపాదించినప్పటికీ దానివల్ల సభ్యులు ప్రభావితులై నట్టింగ్ మాట్లాడుతూ, మైసూరు సోవియట్ పథకం లోని అంశాలను మెచ్చుకున్నారు. అయితే అణ్వస్త్ర నిరాయుధీకరణకు ఆ పథకంలో సూచనలులేవని విమర్శించారట.

అమెరికన్ పథకం ప్రకారం, ప్రపంచ నిరాయుధీకరణ ఒప్పందంపై సంతకాలు చేసే దేశాలన్నీ ఈక్రింది సమాచారం ఇవ్వవలసివుంటుంది. (1) వారివద్దనున్న అణ్వస్త్ర పరికరాలు, (2) అణ్వాయుధాల నిల్వ, (3) అణ్వాస్త్రాల ఉత్పత్తి, (4) వారు నుంకల్పించిన అణ్వస్త్ర పాటవ పరీక్షలు.

అణ్వస్త్రాలు గల దేశాలు వాటికి సంబంధించిన పరికరాలను శాంతియుత కార్యాలకు మళ్ళించాలి.

నిరాయుధీకరణ చర్చలలో పాల్గొంటున్న ఏ దేశాలు ఒక వున్నతాధికార సంస్థగా ఏర్పడి, ప్రథమ దశలో ఆయుధాల తగ్గింపు పరిమితులపై ఒప్పందానికి రావాలని అమెరికన్ పథకం కోరుతోంది. ముసాయిదా నిరాయుధీకరణ ఒప్పందాన్ని తయారు చేయడానికి న్యాయమూర్తుల సంఘం ఒకటి నియమించబడుతుంది.

ఆ తర్వాత, పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పడిన పిమ్మట, ఇతర దేశాలతో కూడిన శాశ్వత నిరాయుధీకరణ సంఘం ఏర్పడుతుంది.

దానికి ఒక డైరెక్టర్ జనరల్ వుంటారు

నిరాయుధీకరణ చర్చలలో ఆయుధాలతో ప్రారంభించి, అణ్వస్త్రాలవైపుకూడా క్రమంగా ఆజమాయిషీ వహిస్తుంది.

కాశ్మీర్ భారతదేశంలో అవిచ్ఛేదాంతర్భాగమే

—శ్రీ నెహ్రూ పునరుద్ఘాటన

అలహాబాద్, ఏప్రిల్ 4

కాశ్మీర్ భారతదేశంలో లీనం అయిందనీ, అందుకని న్యాయశాస్త్ర రీత్యా, రాజ్యాంగరీత్యాకూడా అది భారత దేశంలో అంతర్భాగమనీ ప్రధాని నెహ్రూ ఇక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ పునరుద్ఘాటించారు.

కాశ్మీర్ సమస్యపై భారతదేశం వహించిన దృక్పథాన్ని మాష్టర్ ఫ్యూనిస్ - క్రుశ్చేవ్‌ల బలపరచారని ఆయన ప్రకటించినందుకు తాను ప్రభుత్వానికి హృదయపూర్వకమైన కృతజ్ఞతాభివందనాలు చేశాను.

ఇటీవల ఢిల్లీ పత్రికా గోష్ఠిలో కాశ్మీర్ సమస్యపై చేసిన ప్రకటనను శ్రీ నెహ్రూ ప్రస్తావించి ఆప్రకటనను పట్టి పరిష్కారంలో తీవ్రవిరుద్ధతలేర్పడినదనీ, కాగా దానికి స్వాగతం ఇచ్చిన దేశాలుకూడా లేకపోలేదని అన్నారు.

కాశ్మీర్ సమస్య విషయంలో అనిశ్చిత పరిస్థితిన్ను కాశ్మీర్ అభివృద్ధి కుంటుపడుతున్నదనీ, అందుకని పరిస్థితిని స్పష్టపరచడంకోసం ఆ ప్రకటనచేయవలసివచ్చిందనీ శ్రీ నెహ్రూ అన్నారు.

గత కొన్ని సంవత్సరాల్లోనూ కాశ్మీరు బ్రహ్మాండమైన అభ్యుదయాన్ని సాధించిందనీ, ఇప్పుడు కాశ్మీర్ సమస్యను తిరగతోడితే తూర్పు పశ్చిమ పాకిస్తాన్లలో లక్షలాది కాండిశీకులు అవస్థ పడుతున్నట్లే కాశ్మీరు ప్రజలు నాశనమైపోతారని శ్రీ నెహ్రూ అన్నారు.

ఆజాద్ కాశ్మీర్ అనే ప్రాంతంలో ఆస్థిర మాంద్యంన్ను యుద్ధవిరమణ శ్రేణిదాటి అనేకులు ఇవతలికిరావాలని తెహతెహ లాడుతున్నారన్నారు.

వారు ఈవలకు రావడాన్ని నిరోధించకుండాపుంటే ఈపాటికి లక్షలాది ముస్లింలు ఇటువైపు వచ్చిపుండేవారన్నారు.

కాశ్మీర్ సమస్యను పునరాలోచించడానికి దారితీసిన సమస్యలను ఆయన వివరించి కాశ్మీర్ సమస్యను పెకింపులతో పరిష్కరించడానికి భారతదేశం ఎన్నటికీ సిద్ధపడదని నెహ్రూ స్పష్టీకరించారు.

నిరాయుధీకరణపై లండన్ చర్చలు

సోవియట్ ప్రతిపాదనలను వివరించమని అభ్యర్థన

లండన్, ఏప్రిల్ 3

నిరాయుధీకరణ విషయంలో సోవియట్ ప్రతిపాదించిన నూతన పథకాన్ని మరింత వివరించవలసిందిగా పాశ్చాత్యరాజ్యాల ప్రతినిధులు నేడు ఐ. రా. స. నిరాయుధీకరణ ఉపసంఘం సమావేశంలో కోరారు.

నేటి సమావేశంలో అమెరికన్ ప్రతినిధి హెరాల్డ్ స్టాసెన్ కొన్ని ప్రతిపాదనలు చేశారు. నిరాయుధీకరణపై ఒప్పందం కుదిరినట్లయితే, రష్యా, ఫ్రాన్సు, అమెరికాల సేనలకు 2½ లక్షలకు తగ్గించాలని, బ్రిటన్, ఫ్రాన్సుల సేనలను ఏడున్నర లక్షలకు తగ్గించాలని ఆయన సూచించారు. మిగతా దేశాల సేనలుకూడా విదుల లక్షలకు మించరాదన్నారు.

ఒకటేదీని నిర్ణయించి, ఆ తర్వాత, ఆణ్వాస్త్రి వస్తువు లన్నిటినీ శాంతియుత కార్యాలకు నినియోగించాలని, ఆటం, హైడ్రోజన్ బాంబులు తయారుచేయరాదని స్టాసెన్ సూచించారు.

బ్రిటిష్ ప్రతినిధి ఆంథోనీ నట్టింగ్ మాట్లాడుతూ, సూతన సోవియట్ పథకంలో కొన్ని అంశాలను మెచ్చుకున్నారు. అయితే అణ్వస్త్ర నిరాయుధీకరణకు ఆ పథకంలో సూచనలులేవని విమర్శించారట.

అమెరికన్ పథకం ప్రకారం, ప్రపంచ నిరాయుధీకరణ ఒప్పందంపై సంతకాలు చేసే దేశాలన్నీ ఈక్రింది సమాచారం ఇవ్వవలసివుంటుంది. (1) వారివద్దనున్న అణ్వస్త్ర పరికరాలు, (2) అణ్వాయుధాల నిల్వ, (3) అణ్వాస్త్రాల ఉత్పత్తి, (4) వారు నుంకల్పించిన అణ్వస్త్ర పాటవ పరీక్షలు.

అణ్వస్త్రాలు గల దేశాలు వాటికి సంబంధించిన పరికరాలను శాంతియుత కార్యాలకు మళ్ళించాలి.

నిరాయుధీకరణ చర్చలలో ఆయుధాలతో ప్రారంభించి, అణ్వస్త్రాలవైపుకూడా క్రమంగా ఆజమాయిషీ వహిస్తుంది.

ఆయుధాలే పరిష్కార మార్గంకాదు

ఐసెన్‌హోవర్‌కి ట్రూమోదయం

వాషింగ్టన్, ఏప్రిల్ 4

"విదేశాంగసమస్యలకు పరిష్కారం ఆయుధాల్లోనే ఉంది అనే తెలివి తక్కువ భావనను అమెరికన్ ప్రజలు నమ్మకూడదు" అని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడొక ప్రసంగంలో హెచ్చరించారు.

అమెరికా జీవన విధానాలను గురించి విరివిగా ప్రచారం చేసేందుకు ఏర్పడిన ఒక సంస్థకు చెందిన వారితో ఇష్టాగోష్టిలో ఆయన ఈ హెచ్చరిక చేశారు.

వ్యక్తికుండొక్క ప్రాధాన్యతనూ, విదేశాలలో అక్కడి ప్రజల జీవనస్థాయిని అభివృద్ధి చేయాలనే దృష్టితో పరిశ్రమలను పెంపొందించవలసిన ఆవశ్యకతనూ ఐసెన్‌హోవర్ నొక్కిచెప్పాడు. అటువంటి దేశాలకు ఆవిధంగా సహాయం చేయాలనేదే అమెరికా లక్ష్యం అని ప్రచారం చేసేందుకు ఈ ప్రచారక సంస్థ వంటివి చాల అవసరం అనికూడా ఆయన అన్నారు.

కమ్యూనిస్టు దేశాలు తాము చేయగల సహాయం గురించి గొప్పగా ప్రచారం చేస్తున్నాయనీ, వారి మాటలను వింటున్నవారు "బానిసత్వం పునాదులమీదనే కమ్యూనిజం పెంపొందుతుందనే విషయాన్ని గుర్తించడంలేదు"ని ఆయన అన్నారు. అమెరికన్ సమాజంలాంటి సమాజాల్లోనే స్వాతంత్ర్యం వికసిస్తుందన్నారు.

ఫ్రాంకోతో మొరాకో సుల్తాన్ చర్చలు

స్పానిష్ మొరాకో స్వాతంత్ర్యం గురించి

మాడ్రిడ్, ఏప్రిల్ 4

మొరాకో సుల్తాను సిడి మహమ్మద్ బెన్ యూసుఫ్ స్పెయిన్ రాజధాని మాడ్రిడు నేడు చేరుకున్నారు. జనరల్ ఫ్రాంకో, అతని మంత్రివర్గ సభ్యులూ ఆయనకు స్వాగతమిచ్చారు.

స్పెయిన్ అధీనంలో వున్న మొరాకో ప్రాంతానికికూడా స్వాతంత్ర్యం ఇచ్చి, దానిని స్వతంత్ర మొరాకోలో చేర్చివేయడం గురించి ఫ్రాంకోతో సంప్రతింపులకు వారు వచ్చారు. ఈ సంప్రతింపులు అయిదు రోజులు జరుగుతాయి.

స్టాలిన్ని విమర్శిస్తున్నా కమ్యూనిస్టుల లక్ష్యాలుమారలేదట

ఐసెన్ హోవర్, డల్లెస్‌ల నిస్పృహ

వాషింగ్టన్, ఏప్రిల్ 4

స్టాలిన్ని విమర్శిస్తున్నప్పటికీ కమ్యూనిస్టుల ప్రధాన లక్ష్యాలలో మార్పులు వచ్చినట్లేమో కనబడడం లేదని అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నారు.

ప్రపంచాధిపత్యమూ, కార్మికవర్గ నియంతృత్వమే ఇంకా కమ్యూనిస్టుల లక్ష్యాలుగా ఉన్నవని వ్యాఖ్యానించారు.

డల్లెస్ విమర్శ

సోవియట్ నాయకులు స్టాలిన్ని విమర్శిస్తున్నప్పటికీ సోవియట్ విదేశాంగ విధానాన్నిగాని, దేశీయ విధానాన్నిగాని వారు పెద్దగా మార్చుకున్నట్లేమో కనబడడంలేదని అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ నిన్న ఒక పత్రికాగోష్ఠిలో అన్నారు.

"అయితే, గతంలో జరిగిన అనేక విషయాలను వారు విమర్శించుకోవడం ఆశాజనకమే"ని అన్నారు.

స్టాలిన్ కృషి - లోపాలు

చైనా కమ్యూనిస్టుపార్టీ సమీక్ష

హాంకాంగ్, ఏప్రిల్ 4

లెనిన్ తదనంతరం స్టాలిన్ మార్క్సిజాన్ని లెనినిజాన్ని సృజనాత్మకంగా అభివృద్ధి పరచాడు. కాని ఆ తర్వాత ఆయన కొన్ని తప్పులు చేశాడు. సమిష్టి నాయకత్వానికి వ్యతిరేకంగా తన వ్యక్తిగత అధికారాన్ని స్థాపించాడు అని చైనా కమ్యూనిస్టు పార్టీ పొలిట్ బ్యూరో ఒక ప్రకటనలో పేర్కొన్నది.

పొలిట్ బ్యూరో చేసిన ప్రకటనను పెకింగ్ "పీపుల్స్ డెయిలీ" నేడు ప్రచురించింది. నవచైనా వార్తా సంస్థ దీన్ని బాహాటీసింది.

"కమ్యూనిస్టు పార్టీల నాయకులు మిక్కిలి నమ్రతతో ప్రవర్తించాలి; జాగరూకులై మెలగాలి. ప్రజలను ఆంటిపెట్టుకొని వుండాలి. వాస్తవ విషయాలే మిటి అని పదే పదే తరచి చూస్తూ వుండాలి. నిరంతరం విమర్శ, ఆత్మ విమర్శలు చేసుకుంటూ వుండాలి" అని ఈ ప్రకటన విశ్లేషించింది.

"సరిగ్గా ఈ పని చేయనందువల్లే, స్టాలిన్ తన జీవిత ఉత్తరభాగంలో పార్టీ అగ్రనాయకుడుగా, ప్రభుత్వ అధినేతగా కొన్ని తీరుమైన పొరపాట్లు చేశాడు.

"ఆయనలో అహంభావం ప్రవేశించింది. అప్రమత్తత లోపించింది. ఆయన ఆలోచన స్వీయాత్మక ధోరణిలో నడవసాగింది. కొన్ని ముఖ్యమైన సమస్యలపై ఆయన తప్పు నిర్ణయాలు చేశాడు. అందువల్ల తీవ్రమైన, హానికరమైన పరిణామాలు సంభవించాయి."

సోవియట్ ప్రజలు, కమ్యూనిస్టు పార్టీ సాధించిన ఘనవిజయాలకు మార్గం చూపిన మహానీయుడు లెనిన్ అని ఈ ప్రకటన పేర్కొంటున్నది. లెనిన్ మరణం తర్వాత, మార్క్సిజం - లెనినిజాన్ని స్టాలిన్ సృజనాత్మకంగా అమలు జరిపారు. అభివృద్ధిచేశారు. ఆయన ప్రజల అభిప్రాయాలను వ్యక్తపరిచారు. మార్క్సిజం లెనినిజాన్ని అమలుజరిపే మహోద్యోగపుడుగా నిరూపించుకున్నారు.

"అయితే లెనినిస్టు పంథాను అమలు జరపడంవ్వారా, సోవియట్ దేశంలోనూ, వెలుపలాకూడా స్టాలిన్ ప్రజలలో గొప్ప ప్రతిష్టలు చూరగొన్న తర్వాత, తన స్వదేశీయ పాత్ర ఆర్థిక్యను గురించి ఆయన మితిమీరిన ఆత్మస్తుతికి పూనుకున్నాడు. సమిష్టినాయకత్వానికి వ్యతిరేకంగా తన వ్యక్తిగత అధికారాన్ని స్థాపించుకున్నాడు" అని ఈ ప్రకటన వివరించింది.

వ్యవసాయాభివృద్ధి పట్ల, వైతుల సంక్షేమం పట్ల స్టాలిన్ తగుశ్రద్ధ వహించలేదని కూడా ఈ ప్రకటన పేర్కొన్నది.

అయితే, చరిత్రలో ప్రప్రథమ సోషలిస్టురాజ్యం, ఏ నాడో కొన్ని లోపాలు చేయకుండా శ్రామికవర్గ నియతృత్వాన్ని అమలు జరపగలుగుతుందని ఎవ్వరూ ఊహించలేరు అని కూడా ఈ ప్రకటన స్పష్టం చేసింది.

ఎన్టీఆర్, ఏప్రిల్ 4

ఎన్టీఆర్ మున్సిపల్ అభ్యర్థి మూడుగాస్వతంత్రాభ్యర్థిపీటర్ కోర్యా ఎన్నికయ్యాను. కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోయాను. 30 మంది సభ్యులుగల ఈ మున్సిపల్ కౌన్సిల్‌లో కాంగ్రెసు వారికి 14 స్థానాలే వచ్చాయి.

'జిల్లా ఏకంకాకపోయినా శాంతి స్థాపన సాధ్యమే'

ఫ్రెంచి ప్రధాన మంత్రి అభిప్రాయాలతో ఏకీభవిస్తూ కృశ్చేవ్ అభిభాషణ

మాస్కో, ఏప్రిల్ 3

"ప్రతిపాదించిన మైమోలే మేము చెప్పేవన్నీ అంగీకరించాలని మేమ నడగలేదు. కాని అంతర్జాతీయ సమస్యలపై ఆయన చెప్పిన విషయాలను, ఆయన చేసిన విమర్శనలను మేము పూర్తిగా ఆమోదిస్తున్నాం" అని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి క్రుశ్చేవ్ నేడన్నారు. (స్వీడిష్ ప్రధానికి క్రెమ్లిన్‌లో విందు జరిగిన సందర్భంలో క్రుశ్చేవ్ ఈ మాటలన్నారు. కొంతవరకు నిన్ననే దీన్ని ప్రకటించాము.—సం॥.)

క్రుశ్చేవ్ ఈమాటలనగానే ఆయన ప్రక్కనే నిలబడివున్న మోలట్‌వ్ అందుకుని, "ముఖ్యంగా మోలే చేసిన విమర్శలను పూర్తిగా ఆమోదిస్తున్నాం." అని అన్నారు.

"నిరాయుధీకరణపై మోలే చెప్పిన మాటలు మాకు బాగా నచ్చాయి" అని మళ్ళీ క్రుశ్చేవ్ అన్నారు. జెనీవా అగ్రరాజ్యాధినేతల సభలో నిరాయుధీకరణను మూడవస్థానం ఇవ్వవలెగా, మోలే దానికి ప్రధమస్థానం ఇవ్వడం గుర్తించవలసిన విషయమన్నారు.

మోలట్‌వ్ పైపు తిరిగి క్రుశ్చేవ్ ఇలా అన్నారు. "జెనీవాలో మనం మన వైఖరిని ఎలా సమర్థించుకున్నా మో మీకు జ్ఞాపకంవుంటుంది. కాని మనం వాటిపైనే పట్టుబట్టలేదు. కారణం ఏమంటే, ఫ్రెంచి ప్రధాని రాజ్యాల వైఖరి, మనవైఖరి పూర్తిగా విరుద్ధంగా వున్నాయి."

సోవియట్ అప్పుడు చెప్పిన మాటలనే ఇపుడు ఫ్రెంచి ప్రధాని చెబుతున్నాడని క్రుశ్చేవ్ అన్నారు. జర్మన్ సమస్యను మోలే వివరించిన వైఖరి ఆసక్తికరమైందని అన్నారు.

"జర్మనీ ఏకీకరణ జరగకుండానే శాంతిస్థాపన సాధ్యం కాగలదా?" అని ప్రశ్నించి క్రుశ్చేవ్ "సాధ్యం కావచ్చు" అని తానే జవాబు చెప్పారు. "అయితే శాంతి స్థిరంగా వుంటుందనే హామీ వుండాలి. ప్రజలు శాంతిగా జీవించాలని కోరుకుంటున్నారు" అని క్రుశ్చేవ్ పేర్కొన్నారు.

ప్రజలు శాంతియుత జీవితంగడపకుండా చేస్తున్నది అట్లాంటిక్ కూటమియేనని, అది దురాక్రమణకు సన్నాహం చేస్తున్నదని క్రుశ్చేవ్ అన్నారు.

"జర్మనీ సమస్యనైనా బలాత్కారిత్వ తమకున్నదానిపద్ధతిలో ఎదిరిపక్షం మాట్లాడినట్లయితే మాకుకూడా బలాత్కారిత్వం వుండంటాం" అని అన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో జర్మన్ సమస్య పరిష్కార సాధ్యమని భావిస్తున్నారా అని ఫ్రెంచి విలేఖరులు ప్రశ్నించగా, "జర్మనీ సమస్యను జర్మన్ ప్రజలే పరిష్కరించుకోవాలని మేము ఇదివరకే స్పష్టంగా చెప్పాం" అని క్రుశ్చేవ్ అన్నారు.

అంతిమ మోలట్‌వ్ కలుగజేసుకుని, ఫ్రెంచి ప్రధానీ, విదేశాంగ మంత్రి చేసిన ప్రకటనలు ఫ్రెంచి ప్రజల అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నవన్నారు.

"ఇలాంటి మాటలను వినడం మాకిదే ప్రథమం. ఇంతవరకూమాట్లాడిన వాతావరణాన్ని ఫ్రెంచి ప్రధాని వివేకంతో మార్చారు" అని మోలట్‌వ్ అన్నారు.

ఈ విందుకు ప్రస్తుతం సోవియట్‌లో పర్యటిస్తున్న ఫ్రెంచి మోటరీ ప్రతినిధివర్గ సభ్యులుకూడా హాజరైనారు. వారి నుద్దేశించి క్రుశ్చేవ్ "ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ ఇప్పుడున్నంతబాగా ఎన్నడూ లేదు. పశ్చిమరాజ్యాల పన్నాగాలను మీరు వ్యతిరేకించాలి. కమ్యూనిజమే బయించి తీయుతుంగ" అని అన్నారు.

ఇది నేను నమ్మను అని ఒక పాశ్చాత్య విలేఖరి అనగా, "మీ ఖాయాన్ని ఎలా వున్నా, చరిత్ర తప్పక స్పష్టం చెందుతుంది. మీ కొడుకులు గాని, మనుమలుగాని కమ్యూనిస్టులవుతారు" అని క్రుశ్చేవ్ చెప్పారు.

లానా, ఏప్రిల్ 4

సంయుక్త మహారాష్ట్రి వాలంటీర్లు ఇక్కడ మూడురోజులుగా సత్యాగ్రహం సాగిస్తున్నారు. నేటి సత్యాగ్రహ సందర్భంలో పోలీసులు ఆరుగురిని అరెస్టు చేశారు.

ఎగువసభ

(1 వ పేజీ తరువాయి)

మొక్క- విస్తరణగాగాక సుకొన్ని రాష్ట్రంగా గుర్తించాలి.

ఏకగ్రీవ సవరణలు పుండాలి

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ బసవా లెక్షి శంకరయ్యగారు తీర్మానంపై ప్రసంగిస్తూ యిలా అన్నారు:

ప్రభుత్వ పక్షంవారు ప్రతిపక్షాలన్నిటితో సంప్రదించి బిల్లుకు ఏకగ్రీవ సవరణలు ప్రతిపాదించి పుండాల్సింది. అలాకాకుండా ప్రభుత్వపక్షం యథరిగా సవరణలు సంప్రదించకుండా 1962 వరకూ ఆంధ్ర శాసన సభ్యుల జీవితాన్ని పొడిగించాలనీ, ఎగువసభాన సభ్యుల పుదాలనీ సవరణలు ప్రతిపాదించడం ఇది శోచనీయమైన విషయం.

సరిహద్దుల సమస్యా పరిష్కారానికి గ్రామాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలి 1957 లో ఆంధ్ర ప్రాంతాలలాగే కూడా శాసన సభకు ఎన్నికలు జరుగుతాయి.

తరువాత ప్రసంగించిన కాంగ్రెసు శాసన సభ్యులు చాలామంది భాజలలో కమిషన్ సూచించినవిధంగా బళ్ళారిలోని తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతాన్ని ఆంధ్ర - తెలంగాణా చేర్చాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ భీమాకంపెనీ ఫీల్డు ఆఫీసర్ల సభ

విజయవాడ, ఏప్రిల్ 4

ఆంధ్రప్రదేశ్ భీమాకంపెనీల ఫీల్డు ఆఫీసర్లు(జీతాలు తీసుకొనేవారు)మహాసభ ఈనెల 6 వ తేదీ సాయంత్రం 4 గంటలకు విజయవాడలోని రామమోహన్ లైబ్రరీ హాలులో జరుగుతుందనీ, ఫార్లమెంటు సభ్యులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు సభను ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలుపుతున్నారు.

ఆంధ్ర ప్ర. సో. పార్టీ కార్యవర్గ సమావేశం

విజయవాడ, ఏప్రిల్ 4

ఆంధ్రరాష్ట్ర ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గ సమావేశం 7, 8 తేదీలలో విజయవాడ వించిపేటలో జరుగుతుంది. జిల్లాపార్టీ అధ్యక్ష కార్యదర్శులుకూడా సమావేశానికి ఆహ్వానించబడ్డారు.

తానా జైలులో వుంటున్న శ్రీ డాంగే తీవ్ర అస్వస్థత

తనీసం ఎరవాడా జైలుకు మార్చడానికి కూడా బొంబాయి ప్రభుత్వ నిరాకరణ

బొంబాయి, ఏప్రిల్ 4

ప్రస్తుతం థానా జైలులో డిటెన్షన్‌లోవున్న భారత కమ్యూనిస్టుపార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ ఎస్. ఎ. డాంగే చాల అస్వస్థతలో వున్నారని మహారాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ తాత్కాలిక కార్యదర్శి శ్రీ యన్. యన్. బాలేరావు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

బొంబాయితో కూడిన సంయుక్త మహారాష్ట్రి సాధనకోసం జరుగుతున్న ఆందోళనను పునస్కరించుకొని ప్రభుత్వం శ్రీ డాంగేను ఫీల్డ్‌నుండి బొంబాయి విమానాశ్రయంలో దిగిన మరుక్షణంలో అరెస్టుచేసి డిటెయిన్ చేసింది.

ఆయనను థానా జైలులో డిటెయిన్ చేశారు.

ఆయనకు రక్తపుపోటు తక్కువగా వుండటంవలన రోజు రోజుకు బలహీనమైపోతున్నారు. ఆయన వయస్సుకు రక్తపుపోటు 135 వుండవలసిందని వంద మాత్రమే వుంది. జైలులో ఆయన ఇంతవరకు రెండుసార్లు స్పృహ తప్పి పడిపోయారు.

తనను ఎర్రవాడ సెంట్రల్ జైలుకు మార్చవలసిందిగా డాంగే కోరగా, కనుక ఆ కోరికను తీర్చుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

సిస్మా సూత్రానికి చట్టం

సిస్మాసూత్రాన్ని చట్టం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించుతుందని వ్యవసాయశాఖామాత్రి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు తెలియజేశారు.

కాశ్మీర్‌పట్ల ఇండియా పాకిస్తాన్ ఆసియాలో శాంతి స్థాపనకు ప్రమాదకరమని సాక్ ఆధ్యక్షుడు ఇస్కందర్ మీర్జా అన్నారు.

ఇంజనీరింగ్ కళాశాలలు

(1 వ పేజీ తరువాయి)

తిరుపతిలో రాబోయే యింజనీరింగు కళాశాలను సెలక్టుకమిటీ సమస్య లేదని ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

విశాఖపట్నంలో సెలక్టుకమిటీ యింజనీరింగు కళాశాల విషయంలో కేంద్ర ప్రభుత్వం చేసే వెడుతున్నది. ఆలాంటప్పుడు వాల్తేరులో యింజనీరింగు కళాశాలను తిరుపతిలో సెలక్టుకమిటీ సమస్య లేదు.

మనకు యింజనీర్ల కొరతలేదనీ, సూపర్‌వైజర్లు తక్కువగా వున్నారు కనుక ఆ కొరతను తీర్చుకోవాలనీ ముఖ్యమంత్రి అన్నారు.

సంపాదక లేఖలు

దామరమడుగు గ్రామానికి విద్యుచ్ఛక్తి పని నిలుపుదల

మహాశయా!

దామరమడుగు గ్రామం వెల్లూరు ఛార్జ్‌షీట్‌కు 6 మైళ్ళ దూరంలో వున్నది. కొన్నినెలలుగా ఈ గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని గ్రామస్థులు ఆందోళన సాగించారు.

ఈ సంవత్సరారంభంలో బుచ్చిరెడ్డిపాళెంలో జరిగిన బహిరంగసభలో ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ రేగు, మార్చి ఆఖరుకు దామరమడుగు, మరికొన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయగలమని చెప్పడంచారు.

కాని ఫిబ్రవరి వరకు పని ప్రారంభమే కాలేదు. ఆ దశలో శాసనసభ్యులు శ్రీ బస్వారెడ్డి, శంకరయ్య, శ్రీ స్వర్ణ చేమర్యాగారలు విద్యుచ్ఛక్తి శాఖా మంత్రిగారిని కలుసుకొని ఇవ్వటి అవసరాన్ని గురించి చెప్పడం, గ్రామస్థులు తగిన ఆందోళన చేయడం జరిగిన మీదట మార్చి 30 తేదీనుండి పని ప్రారంభించారు. గ్రామ ప్రజలు నిమ్మచ్చక్తి పస్తుందజే నమ్మకంతో చేమ, తగిలిన పైపులు పెట్టి యున్నారు. ఎప్పుడు పని పూర్తి చేయుదురా అని రోజులు లెక్క పెట్టుకోవడం జరుగుచున్నది. ఈ స్థితిలో ఆకస్మాత్తుగా దామరమడుగులో పని ఆపుచేశారు. ఎందుచేతనంటే బుచ్చిరెడ్డిపాళెంలో ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి సోదరుడు బెజవాడ రామిరెడ్డిగారి స్వంత బావులకు విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లు పూర్తి చేయవలసిందిగా ప్రత్యేక వుత్తరవులు వచ్చినట్లూ, అందుకొరకే యిక్కడ పని చేస్తున్న మొత్తం పిబ్బందిని బుచ్చిరెడ్డిపాళెం మార్చి 28 తేదీన తరలించినట్లూ తెలుస్తూంది.

పని చురుకుగా సాగినట్లయితే కనీసం ఏప్రిలు నెలాఖరుకు దామరమడుగు దగ్గర పని పూర్తి అయ్యేది. సుమారు 60 బావుల పని మా గ్రామంలో ఆపి, 8 బావుల కొరకు యీ మార్పు చేయడంపట్ల రైతులు తీవ్ర అసంతృప్తి జెందుచున్నారు.

ఎడగారు సైర్లను సాగుచేసే ఈ రోజుల్లో లేని కరెంటు ముందు ముందు అనవసరంగా చాలా నష్టాలతో భరించుకొనవలసి వస్తుంది కాన దామరమడుగు గ్రామంలో వెంటనే తిరిగి పని ప్రారంభించి ఏప్రిల్ నెలాఖరులోగా రైతు విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసిందిగా ఆంధ్ర విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ గౌతు లచ్చన్నగారిని, జిల్లా అధికారులను కోరుచున్నాను.

ఇట్లు,

కె. చంద్రమోహనరెడ్డి

పంచాయితీబోర్డు సభ్యుడు,

దామరమడుగు, వెల్లూరుజిల్లా.

గూడూరు-రేబిగుంట బ్రాడ్‌గేజ్ కూలీల పాట్లు

మహాశయా!

భారత ప్రభుత్వం గూడూరు-రేణిగుంటమధ్య మీటర్ గేజీని బ్రాడ్ గేజీగా 2½ కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నారుఎన్ని కోట్లుఖర్చు పెట్టినా క్రేమజీవులకు సరియైనకూలీ ముట్టడం లేదు. కంట్రాక్టర్లు,(మలబారుఆసామి) వారితోటి కొంతమంది కూలీలను, మేస్త్రీలను తీసుకువచ్చి యున్నారు. వీరి కూలీలకు (దినసరి) రు. 3-8-0, ఇక మేస్త్రీలకు రు100-0-0లకు సైబడి దొరుకుచున్నది (నెలసరి). ఆంధ్ర కూలీలకు నూతనం (దినసరి) పురుషునకు, రు. 1-0-0 స్త్రీకి రు. 0-12-0లు, సైకిలెట్ చేయువారికి రు. 1-4-0 లు, ఎక్స్‌ట్రా ఫ్యాగింగులకు రు. 1-4-0 లు చొప్పునఇస్తున్నారు. ఆంధ్రమేస్త్రీలకు (దినసరి) రు. 1-4-0లనుండి రు.2-0-0ల వరకు ఇస్తున్నారు.

కంట్రాక్టరుగారు ప్రాంతీయాభిమానంతో మాస్తున్నారు. మలబారు మేస్త్రీలు ఆంధ్రకూలీలమీద ఎలా అజమాయిషీ చలాయిస్తున్నారో విన్న వారికే తెలుస్తుంది. పాట్లపాడిచినా తెలుగు తెలియని ఆమేస్త్రీలుకూలీలను నానా బూతులు మాట్లాడడం జరుగుచున్నది.కొంతమంది కూలీలు ఎక్కువ కూలీ కావలయునని అనుకొనగా "మీరు ఆడికినంయట్ల (దినసరి) పురుషునకు రు. 0-14-0 లు స్త్రీకి రు. 0-10-0 లే యిస్తామనీ, ఇష్టమైతే రండి లేనిచో వెళ్ళమని" కూలీలను వారి గ్రామాలకు తిప్పిపంపడం జరిగింది.

రాళ్ళతో, పుస్కు దిమ్మలతో పని చేయుచున్నప్పుడు చెల్లుట తగలడం సహజం. అలాంటి వారికి ప్రభుత్వ మూలంగానీ, కంట్రాక్టరు మూలంగానీగా ఒక డాక్టరులేదు. కూలీల ఆరోగ్యం సరిచేసుకొని వచ్చు లోగా, పని ఇవ్వడం జరగదు. సంక్రాంతిసమయంలో పీకి మోసాలకు లోనై యండి, కూలీలుఎక్కువ ఆడికినందున పనిలోనుండి వెళ్ళగొట్టడం, మలబారు మేస్త్రీల నిరంకుశత్వం ప్రభుత్వం గమనించవలసి వుంది.

గూడూరు - రేణిగుంట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కూలీ రు. 1-8-0 రూపాయిఅయినాచేయడం మంచిదని సలహాయిచ్చినాకంట్రాక్టరు అంగీకరించలేదట. కంట్రాక్టర్లు సోవిడీతనాన్ని,వారి అనుచరుల దౌర్జన్యాలను ప్రభుత్వము, ప్రజలు పరిశీలించాలి. ప్రభుత్వం తరఫున పనిచేయుచున్న, ఎక్స్‌ట్రా ఫ్యాగింగులకు సైలెట్ చేయు వారిని ప్రభుత్వం నిస్పాక్షికంగా చూడాలి.

పర్మినెంటు ఫ్యాగింగులకురు. 2-4-0లు యిచ్చినప్పుడు ఆడిపని చేయు ఎక్స్‌ట్రా ఫ్యాగింగులకు రు. 1-4-0 లు ఇవ్వడం అన్యాయం. కూలీల విషయంలో కంట్రాక్టరు (దివసరి) పురుషునకు రు. 1-8-0 లు, స్త్రీకి రు. 1-4-0 లు యిచ్చేట్లు చూడాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నాను.

జె. కృష్ణమరాజు,

పిగిలాంపోట్లు, వెంకటగిరితాలూకా

నెల్లూరుజిల్లా.

లేడీడాక్టరు కొరత

మహాశయా!

మార్కాపురం శిక్షణ సంస్థ కేంద్రము నిర్మించి దాదాపు 8 మాసములు గడిచాయి. ఇంతవరకు ఆస్పత్రి యేర్పాటు చేయడం జరుగ లేదు. ప్రస్తుతం ధర్మ సత్రంక్రింద వుపయోగపడుచున్నది. కంభం, మార్కాపురం తాలూకాలలో లేడీ డాక్టరు లేదు. పారిశ్రామిక నగర మగు యీ పట్టణములకు ఒక లేడీ డాక్టరు ముఖ్యావుసరం. ప్రభుత్వం త్వరలో లేడీ డాక్టరును యేర్పాటు చేయగలదని ఆశిస్తున్నాను.

సి. హెచ్. రాఘవ

మార్కాపురం.

లేఖాంశాలు

మార్కాపురం తాలూకా ముడి పేముల, పాపన్నపల్లెప్రజలు మంచినీరు దొరకక నిత్యము నైలుదూరంపోయి అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం వారు పై గ్రామాలలో మంచినీటి బావులు తవ్వించి ప్రజల యిబ్బందులను నివారించాలని ముడిపేముల గ్రామంనుండి శ్రీ దేవిసేని యోగయ్య చౌదరిగారు వ్రాస్తున్నారు.

♦ ♦ ♦

అనంతపురంజిల్లా కదిరి తాలూకా పందిగుంబుకర్ద హైస్కూలు, హాస్పిటలు భవనాలు నిర్మించేందుకుగాను అడవి బ్రాహ్మణపల్లి గుగాని (లంబాడి) తండాలనుండి నిర్బంధంగా చందాలు వసూలుచేస్తున్నారనీ, విరాళాలకొరకు పేదలను బాధించడం ఆపుచేయించాలనీ బుక్కపట్టనుండి శ్రీ యస్. ఎగ్జిక్యూటివ్ నాయక్ గారు వ్రాస్తున్నారు.

నిర్మూరుమిల్లులో 1275 మంది కార్మికుల బర్తరఫ్

కార్మికులపై బిర్లా అనుచరుల స్వైరవిహారం

ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నాయకుల ఖండన

బెల్లంపల్లి, ఏప్రిల్ 2 వేసుకొని కార్మికులపై దాడిని తీవ్ర తరం చేయసాగింది.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకు లవలంబించిన కార్మిక వ్యతిరేక విధానాల ఫలితంగా నిర్మూరులోని బిర్లా మేనేజిమెంటు 1275 మంది కార్మికులను బర్తరఫ్ చేసింది. ఈ సందర్భంలో అఖిల హైదరాబాదు ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యకర్త సభ్యుడు శ్రీ కె. కుమారస్వామి, ఆదిలాబాదు జిల్లా కార్మిక నాయకులు శ్రీ పి. రామస్వామి, జిల్లాకమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ బాపట్ల నరసింగారావు సంయుక్తంగా ఈక్రింది ప్రకటన యిచ్చినారు.

బిర్లా మేనేజిమెంటు సిర్‌సిల్క్-ఫ్యాక్టరీ కార్మికులపై ఈదాడిని 1954 డిసెంబరు నెలలో ప్రారంభించి 576 మందిని పనులనుండి తొలగించింది. నాటినుంచి మేనేజిమెంటు జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులను లేమ వలలో పడ్డాయి. ఇదిలాఉండగా 6-7 నెలలక్రితం ఐ. ఎన్. టి. యు. సి నాయకులు కార్మికులతో సంప్రదించకుండా మేనేజిమెంటుతో అతి ముఖ్యమైన ఒప్పందం ఒకటి చేసుకున్నారు. ఈ ఒప్పందము ననుసరించి కార్మికులు 5 ఏండ్ల పాటు సమ్మెచేసే హక్కును కోల్పోతారు. అంతేగాక 5 ఏండ్లదాకాబోనసు, కరువుభత్యంమొదలగు నవి కోరగూడదు. మేనేజిమెంటు ఒక డిపార్టుమెంటు వారితో నేరుగా డిపార్టుమెంటు పనిని తీసుకోవచ్చు. ఈ ఎగ్రిమెంటును పురస్కరించుకొని క్యాజుయల్, బెంచకర్, కంట్రాక్టు కూలీలు మొత్తం 900 మందిని, మునిసిపలవారినే సాకుతో, మరో 200 మందిని మేనేజిమెంటు పనులనుండి తొలగించివేసింది. 1954 డిసెంబరులో తొలగించినవారితోపాటు 175 మంది ఇంకా నిరుద్యోగులుగానే ఉన్నారు. ఈవిధంగా తొలగించిన మొత్తం 1275 మంది కార్మికుల పని మేనేజిమెంటు మిగిలిన పర్మినెంటు కార్మికులపై పడ్డది.

ప్రతిష్టకోసం సమ్మె పిలుపు

మేనేజిమెంటు - జాతీయ కార్మిక సంఘ నాయకులమధ్య జరిగిన ఈ రహస్య ఒప్పందం బయటపడగానే కార్మికులలో తీవ్రమైన వ్యతిరేకత బయలుదేరింది. ఈ వ్యతిరేకతనుంచి బయట పడేందుకు చిలకంతంగా నాయకులు 'స్లోడౌన్' సమ్మె చేయించారు. సమ్మె చేయనివారిపై దౌర్జన్యం జరిపారు. ఈ బలవంతపుసమ్మె ఫలితంగా వీవింగ్ సెక్షన్‌లో ప్రతికార్మికునికి రు. 15/- నష్టం జరిగింది. దీంతో ఐ. ఎన్. టి. యు. సి. నాయకులు ఆశించిన ఫలితాలు రాలేదు. తమ అసమర్థతను కార్మిక వ్యతిరేక విధానాలను కప్పిపుచ్చుకొనేందుకు ప్రతిచిన్న విషయంమీద నాయకులు రెచ్చిపోయి కార్మికులపై దౌర్జన్య చర్యలకు తల పడ్డారు. మీటింగులకు రానివారిపై, చందాలు ఇవ్వనిరాకరించిన వారిపై, యూనియన్ జమాఖర్చులు ఆడిగిన వారిపై చేయిచేసుకోటం ప్రారంభించారు. గూండాలతో కొట్టించారు. కొత్తగానచ్చిన కార్మికులపై పాతవారు కొందరిని ఉసిగొల్పి దాడిచేయించటం పరిపాటైంది. తుదకు ఈనాయకులగూండాయిజానికి వీరిచర్యలతో ఏకీభవించిన సాధారణ ఐ. ఎన్. టి. యు. సి. కార్యకర్తులు సైతం గుర్రికాక తప్పలేదు. వారు పరస్పరం ప్రయత్నించుకొనే కరపత్రాలు, పత్రికలద్వారా ప్రకటనలే ఇందుకు నిదర్శనం. అంతేకాక గత నెల 28 వ తేదీన జిల్లాకమ్యూనిస్టు కమిటీ ప్రచురించిన కరపత్రాలను పంచుతున్న సిర్పూరు పౌరులను కూడా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ పి. సుబ్బారావుగారిపై ఐ. ఎన్. టి. యు. సి. నాయకులు సుంకరెడ్డి తన అనుచరులను పంపిబాదించాడు. సుబ్బారావుగారు తిర్యాలి ఆసుపత్రిలో చేర్పబడ్డారు.

ఇదేవిధంగా ఆకరపత్రాలు అసుపత్రిలోనున్న సుబ్బారావుగారిని చూచేందుకు వెళ్లుతున్న తాలూకా కమ్యూనిస్టు కమిటీ సహాయ కార్యదర్శి శ్రీ బి. మొండి, అయూబ్‌లపైనను సుంకరెడ్డిమూకలు బలవంతంగా తీసుకెళ్ళి ఐ. ఎన్. టి. యు. సి. ఆఫీసులో నిర్బంధించింది. కరపత్రాలు పంచుతున్నారనే ఉక్రోషంతో మరో ఇద్దరు కార్మికులనుకూడా వీరు తమ పైజన్యచర్యలకు గురిచేశారు. ప్రజా శాంతిరక్షణ బాధ్యత్ని ఆహోరాత్రులు జపించే స్థానిక పోలీసులు ఈ గూండాచర్యలు చేవినిబడినా పట్టించుకున్నట్లు పోలేదు.

కార్మికులకు విజ్ఞప్తి

ఐ. ఎన్. టి. యు. సి. ముఖ్యంగా సంజీవరెడ్డిగ్రూపయొక్క బుద్ధిలేని కొట్లే "కార్మిక సేవ" కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడే మేనేజిమెంటుకు మాత్రమే తోడ్పడుతుంది. సంజీవరెడ్డి మూకా దివాలాకోరు కార్మికవిధానాలు, కార్మికుల కనీస హక్కులను కాలరాచేందుకు, కార్మికులను నిరుద్యోగ పిశాచానికి గురిచేసేందుకు మేనేజిమెంటు మార్గాన్ని సుగమం చేస్తాయి. అంచేత కార్మికులు ఈ గూండాచర్యలను తీవ్రంగా ప్రతిఘటిస్తూ తద్వారా మేనేజిమెంటుతో తమ కనీసహక్కుల సాధనకోసం సంఘటిత మవాలని మా విజ్ఞప్తి. ప్రభుత్వం జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నాయకుల అరాచక చర్యలను, గూండాయిజాన్ని నిరోధించ పూనుకోకపోతే పారిశ్రామిక అశాంతి, తద్వారా పిసుభతిలాలు ఉప్పతిల్లగలవు. వాటికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని స్పష్టం చేస్తున్నాం.

పవర్‌హౌస్‌లో పాతికవేల ఖరీదుసామగ్రిఅపహరణ

విజయవాడ విద్యుచ్ఛక్తి శాఖలో అవకతవకలు, అవినీతి

విజయవాడ, ఏప్రిల్ 4

విజయవాడలో వున్న విద్యుచ్ఛక్తి శాఖ సూపరింటెండింగ్ యింజనీరు కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు సైల్సును చిత్తుకాగితాల క్రింద అమ్మివేశారు. మూడుబస్తాలు నిండే సైల్సును పోలీసులు పట్టుకున్నారు.

పోయిన సైల్సు ఉద్యోగుల ప్రమోషన్లకు,ఇంక్రిమెంట్లకు,యితరాలకూసంబంధించినవనీ, వీటిలో ఆధిక భాగం ఎడ్మినిస్ట్రేటివ్ సెక్షన్‌కు సంబంధించినవని తెలుస్తున్నది.

ఎడ్మినిస్ట్రేటివ్ సెక్షన్‌లోని ఒక ఉద్యోగి లంచాలివ్వని క్రిందితరగతి పనివారలకు ప్రమోషన్ల విషయంలో అన్యాయం చేస్తున్నాడు. ఉద్యోగ నిబంధనలప్రకారం మూడేన్లు పని చేసిన ప్రతి ఉద్యోగి పదవిని భాయం చేయాలి. కాని అయిదారేళ్లుఉద్యోగం చేసినవారి ఉద్యోగాలుకూడా యింత వరకు భాయంచేయలేదు. లంచాలిచ్చిన సందర్భంలో ఒకసంవత్సరం ఉద్యోగం చేసినవారి ఉద్యోగాలు భాయమైన ఉదాహరణలు వున్నాయి. సీనియారిటిని భాతయచేయడంలేదు. సెలవు లిక్వడం విషయంలోకూడా యిదే రకంగా అన్యాయం జరుగుతున్నది. కొందరు పనివారు దాఖలుచేస్తున్న సెలవు చీటీలు మటుమాయ మవుతున్నాయి. ఇటువంటి అవకతవకలు బయటపడతాయనే భయంతో అందుకు భాధ్యుడైన ఉద్యోగి ఒకరు క్రింది తరగతి పనివానిని కట్టుకుని సైల్సును మాయం చేసినట్లు యిక్కడ వాకబు చేయగా తెలుస్తున్నది.

విద్యుచ్ఛక్తి శాఖలో దొంగతనాలు

అవినీతి, దుబారాలలో విద్యుచ్ఛక్తి శాఖ పబ్లిక్ వర్క్సును శాఖకు చిట్టితెమ్ముడుగా తయారైంది. విజయవాడనూర్యారావుపేటలో విద్యుచ్ఛక్తి శాఖకు సంబంధించిన జిల్లా రెవెన్యూ ఉద్యోగి కార్యాలయంలో రు. 250లకు డబ్బూచి, ముఖ్యమైన తాళంచెవులు వున్న యినుపపెట్టె నగదాన్ని దొంగిలించి కలకత్రిం యెవరో అపహరించారు. ఆయినుపపెట్టె ఒక బస్తాకు బిగించబడి వుండేది. ఆబస్తాలో సైల్సుతోపాటు దొంగిలించిన కలిగిన సరుకులు బయలు దేరాయి.

పవర్ హౌసులో యిటీవలనే టర్బయిన్లలో వుపయోగించే వెయ్యి యిట్టడి గొట్టాలను ఎవరో యెత్తుకపోయారు. పిటి ఖరీదు రు25 వేలు వుంటుంది.

గానం లంలో సూపరింటెండింగ్ యింజనీరు కార్యాలయం వుంటున్న భవనంలోనే చేనేత సహకార సంఘ కార్యాలయంకూడ వుంటున్నది. చేనేత సహకార సంఘ కార్యాలయానికి కావాల్సిన విద్యుచ్ఛక్తిని సూపరింటెండింగ్ యింజనీరు కార్యాలయంనుండి వాడారు. ఖర్చయిన విద్యుచ్ఛక్తికి భవనం యజమాని చేనేత సహకార సంఘంనుండీ, ఇంజనీరు కార్యాలయం నుండీకూడ ఒకటిన్నర సంవత్సరంపాటు వసూలుచేసినట్లు తెలుస్తున్నది. ఒకటిన్నర సంవత్సరం గడిచాక యింజనీరింగ్ కార్యాలయం వారు కళ్ళు తెరచి బిల్లు పెరగడానికి కారణం తెల్సుకున్నారు. అప్పటినుండీ యీ పద్ధతికి స్వస్తి జరిగింది. కాని యింజనీరు కార్యాలయంవారు తమ తప్పును కప్పిపుచ్చుకోడానికిగాను యీ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకు పోళ్ళలేదు. కాని ఇందువల్ల ప్రభుత్వం సుమారు 5 వేల రూపాయలవరకు నష్టపడింది.

మార్కెట్ల తాలూకా జమాబంది

రైతు - కూలీ నాయకుల రోడ్డాసు

కనిగిరి, ఏప్రిల్ 3

నెల్లూరుజిల్లా కొండపిగిరి నియోజకవర్గంలోని మార్కెట్లతాలూకా జమాబంది సభ్యుల సమావేశం మార్చి నెల 26 వ తేదీనుండి ఏప్రిల్ 2 వ తేదీ వరకు జరుగుతుందని తాలూకా రైతుసంఘము, వ్యవసాయ కూలీ సంఘాల తరపున ఏవీ గ్రామాలలో జమాబంది జరిగేది వివరముగా 2000 కరపత్రములు అచ్చువేయించి తాలూకా వ్యాపితంగా పంపకముచేసి విరివిగా ప్రచారము చేశారు. 25 వ తేదీ సుండి కనిగిరిలో జమాబందికి సంబంధించిన వ్యవహారములు చూచుటకుగాను తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ మేడం శివరామిరెడ్డి, తాలూకా కమ్యూనిస్టు కమిటీ మెంబరు శ్రీ యస్. పాపిరెడ్డిగారలు ఆఫీసులో వుండి గ్రామాల నుండి వచ్చే రైతులకు, కూలీలకు అర్జీలు వ్రాసి యివ్వడము, సలహాలు యివ్వడము జరిగింది. తాలూకా మొత్తముమీద 300 వరకు అర్జీలు వ్రాసి యిచ్చారు. గ్రామాలలో వ్యక్తిగత ద్వేషాలు పుస్కురించుకొని అన్యాయముగా వ్రాసిన పేనాల్టీలను సాధ్యమైనంతవరకు రద్దుచేయించారు.

రైతు - కూలీలు, వారి ప్రతినిధులు సమర్పించిన విజ్ఞప్తులను, అర్జీలను మేనేజరు సమగ్రంగా పరిశీలించి, నిష్పక్షికంగా విచారించి న్యాయం కలుగుజేశారు.

వయోజన విద్యాలయాల రద్దు ఆలోచనకూడదు

ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ సహాయకార్యదర్శి విజ్ఞప్తి

గుంటూరు, ఏప్రిల్ 3

ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ సహాయ కార్యదర్శి శ్రీ వి. విజయరామరాజు గారిలా ప్రకటిస్తున్నారు:

మాధ్యమిక విద్యను బిడ్డలకందరకూ పూర్తి ఉచితంగా అందజేస్తామన్న ప్రభుత్వనిర్ణయం అందరినీ ఎంతో సంతోషాన్ని కలిగించింది. కాని ఇంతలోనే 1956 సంవత్సరం జూన్‌నుండి వయోజన పాఠశాలలను రద్దు చేస్తామని ఏప్రిల్ 2వ తేదీన ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించినట్లు వార్తాపత్రికలద్వారా తెలియవచ్చింది.

నేడు ఆంధ్రదేశంలోనున్న వయోజన విద్యాపాఠశాలలే చాలతక్కువ. వీనిని యింకా ఎక్కువచేసి నిరక్షరాస్యులైన పౌరులను అక్షరాస్యులను గను, విజ్ఞానవంతులుగను తీయారు చేసుకోవలసిన దశయిది. ఇట్టి సమయంలో వున్న పాఠశాలలనే యూసివేయుటకు ప్రభుత్వం పూనుకోవటం ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది.

ప్రస్తుతమున్న వయోజన విద్యాపాఠశాలలు అనేక కారణాలవలన సక్రమంగా నడుపక మనమాశించిన ఆశయాన్ని పూర్తిగా నెరవేర్చటం లేదన్న విషయం యథార్థం. అయితే వచ్చిన అనుభవాన్నిబట్టి లోటు ఎక్కడ వున్నదో శాస్త్రీయంగా ఆలోచించి సవరించుకోవాలేగాని వ్యవస్థను గురించి ఆలోచించరాదు. ఈ విషయంలో వయోజన విద్యాపూర్వమ పితామహులు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి సలహాలు, ఆనుభవం గడించిన ఉపాధ్యాయుల అనుభవాలను ప్రభుత్వం తీసుకొని పరిష్కరించవచ్చును.

వయోజన విద్యవ్యాప్తి ఆంధ్ర ప్రభుత్వం పెచ్చిస్తున్న డబ్బులో కొంతభాగం కేంద్ర ప్రభుత్వం గ్రాంటును రూపంలో యిస్తున్నది. అనేక రూపాలలో పౌరులద్వారా పోగైన సైకం వసూలు చేస్తున్న ఆంధ్ర ప్రభుత్వం ఈ విద్యాభివృద్ధికి కొంత సైకాన్నైనా ఖర్చుపెట్టడం న్యాయం.

రెండవ పంచవర్ష ప్రణాళికద్వారా భారతదేశంలో ఎన్నో విజయాలను సాధించాలని ప్లానులు వేసుకుంటున్న ఈ సమయంలో, ప్రణాళికా విజయానికి పూర్తిగా సహకరించవలసిన పౌరులను విద్యా, విజ్ఞాన వంతులుగా చేయటం ప్రభుత్వ కర్తవ్యం. ప్రాథమిక విద్యాభివృద్ధిని సుగమం చేయుటకు వయోజన విద్య ఎంతగానో తోడ్పడుతుందన్న విషయంకూడా మరువరాదు. నిరక్షరాస్యులైన పెద్దలను వారి జీవితమంతా ఆలాగే నిరక్షరాస్యులుగా యుంచి యే ప్రభుత్వం కూడా దేశంలో అభ్యుదయాన్ని సాధించలేదు.

అందుచేత పున్నలోపాలను అందరి సహకారంతో సవరిద్ది ప్రస్తుతమున్న పాఠశాలలను యథాప్రకారం కొన సాగించాలని, మున్ముందు విరివిగా వయోజన విద్యాపాఠశాలలను తెరవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ సందర్భంలో కాసనసభ్యులు, విద్యాభిమానులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వ నిర్ణయాన్ని మార్పించుటకు తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరుతున్నాను.

లారీ ప్రమాదంలో ముదుసలి మరణం

బంటుమిల్లి, ఏప్రిల్ 2

30-8-56 తేదీ సాయంకాలం 7 గంటలకు బంటుమిల్లి- బందరుగోడ్డు మీద మల్లేశ్వర బ్రిడ్జిదగ్గర ఎ. డి. కె సెం. 2116 రు. గల లారీక్రింద పైకి లూరు తాలూకా కోరుకొల్లు గ్రామ కాపురస్తురాలు 60 సంవత్సరాలు వయస్సుగల ముసలమ్మపడి కాలు విరిగిపోయింది. ఈ విషయం బంటుమిల్లి హోలీసుస్టేషన్‌కు రిపోర్టు చేయగా పబ్లిక్ ప్రాసిక్యూటరువచ్చి స్టేటు మెంటు తీసుకొని బందరు జనరల్ ఆస్పత్రికి పంపించారు. 31 వ తేదీన ఆమె చనిపోయింది.

నాగ పర్వత ప్రాంతంలో కర్ణాటలాన్ని రేకెత్తిస్తున్న నాగులు 150 వరకూ ఉంటారని శ్రీ నెహ్రూ లోక్‌సభలో చెప్పారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ పరీక్షాఫలితాలు

సెకండ్ యం. బి. బి. యస్.

వాల్తేరు, ఏప్రిల్ 3

ఈ సంవత్సరం మార్చి, ఏప్రిల్ మాసాలలో జరిగిన సెకండ్ యం. బి. బి. యస్. పరీక్షలకు హాజరైనవారిలో క్రింది నెంబర్లు గలవారు ఉత్తీర్ణులైనారు.

పార్టు I

142 143 144 145 146 147 148 149 150 151 152 153 154 155 156 157 158 159 160 161 162 164 165 166 167 168 169 170 171 172 173 174 175 176 177 178 179 180 181 182 183 185 186 187 188 189 190 191 192 193 194 195 196 197 198 199 200 201 202 203 204 205 206 208 210 211 212 213 214 217.

215 నెంబరు ఫలితం తరువాత ప్రకటించబడుతుంది.

పార్టు II

ప్రథమశ్రేణి: లేదు.

ద్వితీయ శ్రేణి: 219 220 21 22 23 24 26 27 28 29 30 31 32 33 34 38 40 41 42 43 44 45 46 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 62 63 65 66 68 70 71 73 74 75 76 77 78 80 81 82 83 84 85 86 87 88 89 90 92 93 95 96 97 98 99.

డిస్టింక్షన్‌లో: 217 247 264.

బయోకెమిస్ట్రీ, బ్యాక్టీరియాలజీ: 235 237 239 269 272 279.

215 నెంబరు ఫలితం తరువాత ప్రకటించబడుతుంది.

భువనగిరి తాలూకా పంచాయితీబోర్డు ఎన్నికల ఫలితాలు

4 పంచాయితీల్లో కమ్యూనిస్టు అభ్యర్థుల ఘనవిజయం

హైదరాబాదు, ఏప్రిల్ 2

నల్లగొండజిల్లా భువనగిరి తాలూకాలో 4 పంచాయితీబోర్డులకు ఎన్నికలు జరిగాయి. మొత్తం 16 స్థానాల్లోంచి కమ్యూనిస్టు అభ్యర్థులకు 13 స్థానాలు, కాంగ్రెసుకు 3 స్థానాలు వచ్చాయి. కమ్యూనిస్టు అభ్యర్థులకు మొత్తం 1950 ఓట్లురాగా, కాంగ్రెసు అభ్యర్థులకు 826 ఓట్లు వచ్చాయి. బొందుగులలో కాంగ్రెసు అభ్యర్థి ఒకరు 5 ఓట్లు మాత్రమే రావటం మూలాన ఆయన డిపాజిట్టు పోగొట్టుకున్నారు.

బొందుగులలోని మొత్తం6 స్థానాలలో, మాధాపురం బోర్డు 4 స్థానాలలో, భావుపేటలోని 2 సీట్లలో కమ్యూనిస్టుఅభ్యర్థులే గెలుపొందారు. పాముకుంటలోని నాలుగు స్థానాల్లోంచి కాంగ్రెసు అభ్యర్థులకు ఒకరు 5 ఓట్లు మాత్రమే రావటం మూలాన ఆయన డిపాజిట్టు పోగొట్టుకున్నారు. కమ్యూనిస్టు పార్టీ బలపరచిన ఇరువురు స్వతంత్ర అభ్యర్థులు, ఒక పార్టీ అభ్యర్థి ఓడిపోయారు.

బజారుధరలు

విజయవాడ, ఏప్రిల్ 5

(మధ్యాహ్నం 1 గంట)

బంగారం ధరలు

మేలిమి ప్లాటా	105	8 0
మూసా	105	0 0
నవరసు	67	8 0
కండి 100 తులములు	183	0 0
1 తులము	1	13 0

ధాన్యం ధరలు

24 నెంబరు	24	0 0
వంకసన్నాలు	22	8 0
12 నెంబరు	21	12 0
ఆక్కుళ్ళు	21	12 0
కుసుమ	21	10 0
కొణామణి	21	10 0

బియ్యం ధరలు

24 నెంబరు	56	0 0
వంకసన్నాలు	52	0 0
12 నెంబరు	51	0 0
ఆక్కుళ్ళు	51	0 0
కుసుమ	50	0 0
కొణామణి	50	0 0

అపరాల ధరలు

మినుములు 240 పౌనులు రేట్	55	0 0
కందులు	35	4 0
వల్లపెసలు(మూగాడి) 36/-	44	0 0
పచ్చపెసలు 230 పౌ॥	43	8 0
పచ్చపెసలు(మెట్టవి) 40/-	42	0 0
సెనగలు (దేశవాళీ)	57	0 0
సెనగలు (పంజాబు)	84	0 0
నలియాలు 90 పౌనులు	52	0 0
ఉలవలు	32	0 0
ఆముదాలు	88	0 0
పంచదార (ఉయ్యూరు)	90	5 9
బెల్లం మణుగు 8 0 0	4	6 0
మిర్చి(వైజాం) ,, 18/-	20	0 0
మిర్చి దేశవాళీ ,,	27	0 0
పీతుల్లి ,,	1	4 0
వెల్లుల్లి ,, 6/-8	7	0 0
చింతపండు(మణుగు) 4-0-0	7	0 0
మువ్వల నూనె (మణుగు)	21	0 0
కొబ్బరినూనె డబ్బా	25	12 0
వేరుసెనగపప్పు 177 పౌ॥ 55/-12	57/-8	
,, నూనె మణుగు	15	13 0
,, కేక్ 160 పౌ॥	14	2 0
,, మట్టిపిండి 160 పౌ॥	16	8 0
కొబ్బరికాయలు 1,000 110/-	130	0 0
పసుపు పుట్టి 180/-	240	0 0
పంచలు 100 ,	104	8 0
,, ఫార్వర్డు	99	0 0

మీ బిడ్డ...

1, 3 సంవత్సరముల మధ్య, శాఖాహారుభైన మగ బిడ్డలలో, లివర్ వ్యాధులు సామాన్యమని, మా లెక్కలపల్ల తేలుచున్నది.

తరుచుగ అజీర్ణ వ్యాధులు, కడుపు ఉబ్బరము, చికాకు ఎబట, కోపము, అకలి మందిగించుట మొదలైన గుణములు లివర్ వ్యాధిని సూచించు లక్షణములు.

వకాలంటే ఒమ్మిచారి సంపి చెప్పండి)

జిమ్మిన్

లివర్‌క్యూర్

జమ్మి వెంకటరమణయ్య & సన్స్

జమ్

'పుంతల సంఘాలు రాష్ట్ర స్వయం పాలనపై సంకుచిత పర్యవసాయి'

ఆంధ్ర శాసనసభలో రాష్ట్రాల బిల్లుపై చర్చసందర్భంలో పలువురి విమర్శ

కర్నూలు, ఏప్రిల్ 4

మండల సలహాసంఘాల నిర్మాణం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమనీ, రాష్ట్రాల స్వయం పాలనను అవి సంకుచిత పరుస్తాయనీ నేడు రాష్ట్రాల బిల్లుపై శాసనసభలో పలువురు సభ్యులు విమర్శించారు.

రాష్ట్రాల బిల్లుపై నేను కూడా ఆంధ్రశాసనసభలో చర్చకొనసాగింది.

శ్రీ లుకిలాపు లక్ష్మణదాస్ (కాం) మాట్లాడుతూ, ఒరిస్సారాష్ట్రంలోని సుమారు పదిలక్షలకుపైగా ఆంధ్రులకు చాల అన్యాయం జరిగివున్నది. ఎంతో త్యాగానికైనాసరే ఆంధ్రులు సంసిద్ధులయి ఈ అన్యాయాన్ని సరిదిద్దాలన్నది. కొత్తరాష్ట్రాలలోపల ఆంధ్ర ప్రదేశ్ అని ఉండాలన్నారు.

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు (కమ్యూ) మాట్లాడుతూ మండల సంఘాలు అవసరమని, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని అన్నారు. ఈ సంఘాల వలన ఎట్టి ప్రయోజనములేదన్నారు.

శ్రీ చిదంబరరెడ్డి: (కాం) బళ్ళారి సమస్యపై జనవాక్య విచారణ జరపాలన్నారు. తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతాన్ని ఆంధ్రలోనే చేర్చాలన్నారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి (నేమనలిస్టు) మాట్లాడుతూ భాషాప్రాతిపదికపై రాష్ట్రాల పునర్నిర్మాణము జరిగినందుకు ఆ ప్రతిష్టంతా ఆంధ్రకు చెందాలన్నారు. సరిహద్దు ప్రాంతాలలో అసంఖ్యాకంగా తెలుగుప్రజ లుండిపోయారనీ, ఆంధ్ర ప్రజలందరి దృష్టి ఈ సమస్యపైనే ఉందనీ అన్నారు.

శ్రీ ప్రకాశం పంతులు (కాం): ఆంధ్రేతరులు ఆంధ్రులో కొన్నిలక్షలే ఉన్నప్పటికి, ఆంధ్రేతర ప్రాంతాలలో సుమారు 50 లక్షల మంది ఆంధ్రులు ప్రవాసజీవితం గడుపుతున్నారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడినతరువాతనైనా ప్రభుత్వం విపక్షపు శ్రద్ధకహీనంలేదు. ఇప్పుడైనా ఈ సరిహద్దు ప్రాంతాలను ఆంధ్రలో జేర్చాలి. మండల సంఘాలు రాష్ట్రాల స్వయం పరిపాలన కుంచించే విధంగా తయారు గావచ్చు. ఆంధ్ర దేశంలోని సహజ సంపదల ఫలితాలను ఆంధ్ర ప్రజలు పొందేలాగానే ఇతర రాష్ట్రాలవారు కూడ మండల సంఘాలద్వారా ఈ సంపదలను వినియోగించుకోవచ్చు. తెలంగాణాకు ప్రాంతీయసంఘం ఉండటం అనవసరం. తెలంగాణా వెనుకబడివుంది గనుక అక్కడ ప్రాంతీయ సంఘం వుండాలంటే తెలంగాణా వెనుకపడిన ప్రాంతాలున్నాయి. అందుచేత అక్కడకూడా ప్రాంతీయ సంఘా లుండటం అవసరంకదా! నూతన రాష్ట్రంలోకి ఆంధ్ర-తెలంగాణా బయలు ఆంధ్ర అనండి లేదా తెలంగాణా అనండి.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (నేమనలిస్టు) ఆంధ్ర తెలంగాణా పేరు ఎవరికీయిష్టంగాలేదన్న సంగతి బిట్లతిమేమనన్నారు. తెలంగాణా నాయకులు "ఆంధ్ర" పేరుకే ఒప్పుకుంటారని తాము శంకించుతున్నట్లు తెలిపారు. రాజధాని ఎక్కడఉంటే అక్కడ జైళ్ళకోస్టు ఉండాలన్నారు.

ఎగువ శాసనసభగురించి మాట్లాడుతూ శ్రీ రామకృష్ణరాజుగారు (లోగడ మీరు ఎగువసభ అధ్యక్షులుగ ఉన్నారు) శాసనసభ నిర్ణయాలపై ఆమోదముద్ర వేసేటిగా మాత్రమే ఈ ఎగువసభ ఉంటే అది అనవసరమన్నారు.

ప్రతిపక్ష తీర్మానాన్ని ప్రభుత్వ పక్షం ఆమోదించిన ఈ దానిని ఆనాడు ఒక్కటే ఒకటుందన్నారు. ప్రతిపక్షం చేసిన సూచనలు పిల్లితో కూచుకున్నవేని ఒకవేళ ప్రభుత్వ పక్షం ఆంగీకరించినా, ఎట్టి సవరణలకు అంగీకరించక బిల్లులను శాసనసభకు తిప్పి పంపుతారు. సవరణలను ఆతరువాత ప్రతిపాదించండంటారు. ఎగువ సభపట్ల ప్రభుత్వ వైఖరి ఇదేఅయినట్లయితే, సభ కావాలని తనకు ఉన్నపట్టీ, అది అనవసరమన్నారు.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి (కాం) మాట్లాడుతూ బిల్లులోఉన్న నిబంధనలపట్లకాక, ఇందుసుండి కొన్ని ముఖ్యమైన విషయాలను మినహాయించిచూసినట్లయితే తాను బిల్లు నిబంధనలను వ్యతిరేకించనున్నానని అన్నారు.

స్వార్థ పూరితమైన వైఖరి

సోషలిస్టు నాయకుడు శ్రీ పి. వి. జి. రాజు మాట్లాడుతూ బిల్లు నిబంధనలపట్ల, వాటి ఆంతర్యంపట్ల కాంగ్రెసుపక్షం అవలంబించిన విధానానికి తాను ఆశాభంగం చెందానన్నారు.

ఇంకా ఇలా అన్నారు:

"ఆంధ్ర సరిహద్దులను దాటి కాంగ్రెసు వృత్తి సాగించదలుచలేదు. రాష్ట్రాల పునర్నిర్మాణం గురించి యావద్భారత దృష్టి తీసుకోలేదు. నూతన రాష్ట్రం ఏర్పడి ఎన్నికలు జరపవలసిరావటంచేత ప్రజాస్వామ్యాన్ని మరిచిపోతున్నారు. ఈ సభను ఎన్నుకుని ఒక సంవత్సరమే అయినది గనుక దీని గడువు పొడిగించాలంటున్నారు. ఇది చాల స్వార్థపూరితమైన వైఖరి.

మండలసంఘాలు ఒక రకంగా భారతరాజ్యాంగ చట్టం యొక్క సామాన్య స్వభావాన్ని విచిన్నపరుస్తాయి. కేంద్రంయొక్కా, రైతీకాధికారాన్ని సమాఖ్యలోని ప్రాంతాలలు ఉల్లంఘించు తాయేమోనన్నే భయంతోనే ఈమండల సంఘాలను తల పెట్టారు. ఈమండల సంఘాలు ముందు ముందు రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థికాధికారాలను కూడా చేతబట్టుకోవచ్చు. రాష్ట్రాలను గ్రూపులుగ చేర్చే ధోరణి ఏజైనాసరే అది ప్రమాదకరం, కాలం గడిచినకొద్ది దేశానికి నష్టదాయకం. పరిపాలనను ప్రజల నుండి మండలసంఘాలే పూడవేసుకోవచ్చు. అందుచేత ఈసంఘాల అధికారాలేమిటో నిర్వచించితే తప్ప వీటిల్లో ప్రజలు పాల్గొనకపోవడము.

ప్రాంతీయ సంఘాలు వద్దు

రెండు ప్రాంతాల విలీనీకరణకు ప్రాంతీయసంఘాల నిర్మాణం తదితరు మార్గాలకంటె రుజు మార్గాలు ఉన్నాయి. ప్రాంతీయ సంఘాలు స్వార్థప్రయోజనాలను మాత్రమే రేకెత్తించుతాయి. అందుచేత ఈ ప్రాంతీయ సంఘాలు అనవసరం. ఒకవేళ తెలంగాణా ప్రాంతంవారు ప్రాంతీయసంఘం లేనుకు కావాలని అనుకుంటె వారికి ఉండనివ్వండి. కాని ఆంధ్ర ప్రాంతానికి మాత్రం అవసరం లేదు. ఆంధ్ర దేశానికిలాడా ప్రాంతీయ సంఘం ఉండటం మేము అందులో పాల్గొనము.

ఉస్మానియా యూనివర్సిటీ మన రాష్ట్ర అధీనంలోనే ఉండాలని ఈ శాసనసభ సిఫారసు చేయాలి. దీనిని హిందీ యూనివర్సిటీగాచేసి కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనీ, యింటివలగ కలిగే చర్చ యేమీ లేదని గోపాలరెడ్డిగారు అన్నారు. తెలంగాణా నాయకులు ఎగువసభి కోరారనీ, దీనికి ఏటా 2½ లక్షలు మాత్రమే ఖర్చవుతుందనీ, మధ్య ప్రదేశ్‌కులాడా ఎగువసభ ఆమోదించాయగనుక తాము గూడా ఇందుకు సమ్మతించామన్నారు. ప్రతిపక్షం కోరుతున్నట్లు ఆంధ్రకు ఇప్పుడే ఎన్నికలు జరపాలంటే సు 50 లక్షలు అవుతాయన్నారు.

కొత్తరాష్ట్రం ఏయే గురించి నిన్నటిసమావేశంలో ఏకీభావం కుదరక లేదనీ ఆయితే ఆంధ్రప్రదేశ్ ఏయేను పరిశీలించడానికి వారు ఒప్పుకున్నారనీ అన్నారు.

హైకోర్టును ఆంధ్రప్రాంతంలోకే పెట్టాలని వాయిదాకోరడంలోకలిపిస్తే లేదనీ అయితే రాజధాని ప్రాముఖ్యత లేదని హోంమంత్రిగారే ఆకరుతతో హైకోర్టును కర్నూలులోనే ఉంచాలని వారు అన్నారని ముఖ్యమంత్రి చెప్పారు. ఇందుపై ఆఖరుప్రయత్నం లేనందుకు గవకు ఏంతో బాధగా ఉందన్నారు.

ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండిన అటువంటి సంప్రదింపులు మొదలు మండలాలని కంతిమా ఉపయోగపడే ప్రణాళిక ప్రజాభిప్రాయం సేకరణ చేస్తే దానిని కాదనడానికి కేంద్రం సిద్ధపడదు. రాష్ట్రాల పునర్నిర్మాణం గురించి యావద్భారత దృష్టి తీసుకోలేదు. నూతన రాష్ట్రం ఏర్పడి ఎన్నికలు జరపవలసిరావటంచేత ప్రజాస్వామ్యాన్ని మరిచిపోతున్నారు. ఈ సభను ఎన్నుకుని ఒక సంవత్సరమే అయినది గనుక దీని గడువు పొడిగించాలంటున్నారు. ఇది చాల స్వార్థపూరితమైన వైఖరి.

మండలసంఘాలు ఒక రకంగా భారతరాజ్యాంగ చట్టం యొక్క సామాన్య స్వభావాన్ని విచిన్నపరుస్తాయి. కేంద్రంయొక్కా, రైతీకాధికారాన్ని సమాఖ్యలోని ప్రాంతాలలు ఉల్లంఘించు తాయేమోనన్నే భయంతోనే ఈమండల సంఘాలను తల పెట్టారు. ఈమండల సంఘాలు ముందు ముందు రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థికాధికారాలను కూడా చేతబట్టుకోవచ్చు. రాష్ట్రాలను గ్రూపులుగ చేర్చే ధోరణి ఏజైనాసరే అది ప్రమాదకరం, కాలం గడిచినకొద్ది దేశానికి నష్టదాయకం. పరిపాలనను ప్రజల నుండి మండలసంఘాలే పూడవేసుకోవచ్చు. అందుచేత ఈసంఘాల అధికారాలేమిటో నిర్వచించితే తప్ప వీటిల్లో ప్రజలు పాల్గొనకపోవడము.

బళ్ళారి సమస్య

బళ్ళారిగురించి కేంద్రప్రభుత్వానికి చెప్పవలసినంతే మోహొదులో చెప్పాం. కాని బళ్ళారిని ఆంధ్రకి తిరిగి యివ్వడానికి కేంద్రం అంగీకరించలేదు. ఒకపారి పరిష్కరించిన సమస్యను తిరిగి పరిష్కరించ బోమన్నారు. బళ్ళారి ఆంధ్రకు రావాలని రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్ భాషా సూత్రంపై సిఫారసుచేయలేదు. ఆర్థిక కారణాలను పురస్కరించుకొనియేనింది. అయితేకుంభద్రప్రాజెక్టు ప్రాంతంపైనే ఆంధ్రప్రభుత్వానికి అధికారం ఈయడానికి కేంద్రం అంగీకరించింది.

బళ్ళారిపై కేంద్ర నిర్ణయాన్ని ఆమోదించాము. అందుపై తగువు పెట్టుకుంటూ కూచోలేము. అయితే ప్రభుత్వం ఈసభకులోలేకుండా ఉంది. సభ తీసుకోవలసిన చర్యను ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రభుత్వం అలక్ష్యంగా ఉందని నిందించి ప్రయోజనం లేదు. మావిధిని మేము నిర్వర్తించాము. అవసరమైతే ఈ సమస్యపైనే గాని, ఇతర సరిహద్దు సమస్యలపైనా కాంగ్రెసు సభ్యులకు ఓటింగు స్వేచ్ఛ యివ్వడానికికూడా సంసిద్ధం.

భద్రభాషా సూత్రంపై ఫజల్ కమిషన్ మనకు రావాలి. నిన్న తెలంగాణా నాయకులను కలుసుకున్నప్పుడు ఆంధ్రకు రావలసిన సరిహద్దు ప్రాంతాలగురించి చెప్పడంతో సరిహద్దు కమిషనే నియామకానికి తాము గూడా ఇందుకు సమ్మతించామన్నారు. ప్రతిపక్షం కోరుతున్నట్లు ఆంధ్రకు ఇప్పుడే ఎన్నికలు జరపాలంటే సు 50 లక్షలు అవుతాయన్నారు.

కొత్తరాష్ట్రం ఏయే గురించి నిన్నటిసమావేశంలో ఏకీభావం కుదరక లేదనీ ఆయితే ఆంధ్రప్రదేశ్ ఏయేను పరిశీలించడానికి వారు ఒప్పుకున్నారనీ అన్నారు.

హైకోర్టును ఆంధ్రప్రాంతంలోకే పెట్టాలని వాయిదాకోరడంలోకలిపిస్తే లేదనీ అయితే రాజధాని ప్రాముఖ్యత లేదని హోంమంత్రిగారే ఆకరుతతో హైకోర్టును కర్నూలులోనే ఉంచాలని వారు అన్నారని ముఖ్యమంత్రి చెప్పారు. ఇందుపై ఆఖరుప్రయత్నం లేనందుకు గవకు ఏంతో బాధగా ఉందన్నారు.

సునలంకర్ స్పీకరే ఆశాభంగతి శ్రీమతి సుశీలాబాయిని లోక్‌సభకు అధ్యక్షులుగా నిలబెట్టడంగురించి కాంగ్రెసు పార్లమెంటరీ కమిటీలో నిర్ణయించిం.

ఆనంతపురంలో విద్యుచ్ఛక్తి విస్తరణ పథకాలు

రాయసభలో మంత్రి వివరణ

కర్నూలు, ఏప్రిల్ 4

ఆనంతపురం తాలూకాలో గూని నిన్నెండి సింగనమలకు విద్యుచ్ఛక్తి ప్రసరణ పొడిగించడానికి కేంద్ర ఇంజనీరు ప్లట్ సీమ తెలూయుచేసి పంపలేదనీ, ఇందుకయ్యే వెచ్చంలండి వ్యయంపై, నూటికి 8.9 వంతులు గాబడిమాత్రమే ఉండటం వలన ఇప్పటికీ స్కీము తల వెట్టలేదనీ విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ గోపాల రెడ్డి లిఖిత సమాధానంలో తెలియజేశారు.

శ్రీ రామసుబ్రహ్మణ్యరెడ్డి ఆడిగిన ప్రశ్నకు మంత్రి పైవిధంగా సమాధానమిచ్చారు.

వెచ్చంలోపుల వ్యయంపై రావలసిన రాబడిని వెనకబడిన ప్రాంతాలపైనా ప్రభుత్వం తగ్గిస్తుందా అని అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ నూటికి 11 నుండి 10 వరకుతెగ్గించామన్నారు.

ఏకోపాధ్యాయ పాఠశాలలకు సెకండరీగ్రేడ్ టీచర్లు

యధ్యంతరగతి మేధావులలో నియోగసమస్య పరిష్కరించడానికి ప్రభుత్వం సెలక్టయిన ఏకోపాధ్యాయ పాఠశాలలకు సెకండరీగ్రేడ్ టీచర్లను నియమిస్తున్నామని మరో ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానమిస్తూ తెలియజేశారు. మాధ్యమిక్ గ్రేడ్ టీచర్లను సర్వసాధారణంగా యితర ప్రాథమిక పాఠశాలల్లో నియమిస్తున్నామన్నారు. ఈ రెండు తరగతుల బోధనల వేర్వేరు శీర్షికలో ఉండే డేనుబట్టే ఈ రెండు రకాల స్కూళ్ళలోనివారి జీతాలుఉంటాయి అని అన్నారు. ఈ పాఠశాలలు సాధారణంగా మారుమూల గ్రామాలలో ఉంటాయికనుక వీరు మూడేసి సంవత్సరాలు కాంట్రాక్టు పద్ధతిమీద పనిచేస్తుంటారు గనుక వీరికి ఈ దొచ్చుజీతాలను యివ్వడం అవసరమన్నారు.

బొంబాయిలో సంయుక్త మహారాష్ట్ర వలంటీర్ల అరెస్టులు

బొంబాయి, ఏప్రిల్ 4

నిషేధాజ్ఞల నుల్లంఘించినందుకు బొంబాయి నగరంలో సంయుక్త మహారాష్ట్ర వలంటీర్లను అరెస్టు చేశారు.

బొంబాయి ఉప ఎన్నికలలో పోటీకి కాంగ్రెస్ విముఖత

బొంబాయి, ఏప్రిల్ 4

బొంబాయి ఉపఎన్నికలలో పోటీ చేయరాదని కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది. అన్ని పక్షాలతో బాడిన సంయుక్త మహారాష్ట్రసమితి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నవిషయంపాతకులకు విదితమే.

పోటీచేయడంవల్ల అనవసర ఉద్రేకాలు పెరగడం తప్పలేదు. ప్రయోజనమేమీ వుండదని కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుభావిస్తున్నారు.

దుర్గాపూర్‌లో బ్రిటిష్ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం

భాయమయినట్లు ప్రకటన

లండన్, ఏప్రిల్ 4

పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో ఎనిమిదికోట్ల పౌనులు ఖర్చుతో బ్రిటిష్ కంపెనీలు ఒక పెద్ద ఉక్కు-, ఇనుముఫ్యాక్టరీని నిర్మించడం భాయమయిందని నేడు లండన్‌లో అధికార ప్రకటన జరిగింది.

ఇందుకోసం కొన్ని బ్రిటిష్ కంపెనీలు కలిసి ఒక సంస్థగాఏర్పడ్డాయి. విదేశాలనుండి ఇంతపెద్ద కాంట్రాక్టు బ్రిటన్‌కు ఇదివరకు కన్నదూ రాలేదని ఈ కంపెనీవారు ప్రకటించారు.

దుర్గాపూర్‌సమీప ప్రాంతంలో ఫ్యాక్టరీకి ఏటా పదిలక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేస్తుంది. ముందు ముందు ఈ ఉత్పత్తిని రట్టింపు చేయడానికి అనువుగా కూడా నిర్మిస్తారు.

మామూలుగా జరుగుతున్నట్లు భారత ప్రభుత్వం బ్రిటిషనుండి కావలసిన యాంత్రిక్ర అంతా కొను

పృథివినాత్మక ఆలోచన దేశాభివృద్ధికి అవసరం

పదార్థ విజ్ఞానశాస్త్ర పరిశోధన సంస్థ భవనాలప్రారంభోత్సవంలో నెహ్రూప్రసంగం

అలహాబాద్, ఏప్రిల్ 4

అలహాబాద్‌లో ఆసునికి పదార్థ విజ్ఞాన శాస్త్రపరిశోధనకి సంస్థ భవనాలను ప్రధాని నెహ్రూ నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనాలు ఆయిరులక్షల రూపాయలు ఖర్చులో కట్టినని. ఎలక్ట్రానిక్స్, రేడియో ఫిజిక్స్ పరిశోధనలకు కావలసిన అధునాతన పరికరాలు ఇందులో ఉన్నాయి.

"దేశంలో సృజనాత్మక ఆలోచనను పెంపొందించాలి," అని ప్రధాని నెహ్రూ తన ప్రారంభోపన్యాసంలో అన్నారు.

ఆయన ఇంకా ఇలాఅన్నారు:

"సృజనాత్మకమైన ఆలోచనలేనిది ఏదేశమూ పురోగమించజాలదు. సృజనాత్మకశక్తిల దేశమే సాహిత్యము, వాస్తుశిల్పములతోసహా జీవితంలోని అన్నిరంగాల్లోనూ ముందుకు పోగలదు.

"ఈ సృజనాత్మక ఆలోచనే ఏ దేశానికయినా బలం. ఏ దేశమయినా పురోగమిస్తుందా లేక, పతనమవుతున్నదా అనే విషయాన్ని దాని సారస్వతాన్ని బట్టి చెప్పగలము.

"ఇప్పుడు రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమయింది. ఇది ప్రారంభమయినప్పుడు విజ్ఞానంలోని అనేకులు ఈ ప్రణాళికలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించాము. వారు తమతమ దేశాల అభివృద్ధి కార్యక్రమాల్లో సంపాదించిన అనుభవాలను ఉపయోగించుకోడానికి వారిని ఆహ్వానించాము.

"ఏ దేశాన్నీ అనుకరించడం వల్ల మనం అభివృద్ధి పొందలేమని వారిని కలుసుకున్న తరువాత నిర్ణయానికి వచ్చాము. అయితే వారి అనుభవాలను మనం ఉపయోగించుకోవచ్చు. మన ఆర్థిక వ్యవస్థను మనమే కనిపెట్టాలిగాని, ఇతరులను అనుకరించ కూడదు. ఇదే మనదేశపు ప్రస్తుత పరిస్థితులకు తగిన మార్గం.

"దేశంలో సృజనాత్మక భావనా శక్తిగలవారు ఆట్టేమందిలేరు. దేశపు ఆర్థికపురోభివృద్ధి ఆశక్తిమోదనేఆధారపడిఉంది.

"భారతదేశంలో ఈ సృజనాత్మక భావనాశక్తికి కొరతలేదని మనప్రాచీన గ్రంథాలు చాటి చెబుతున్నాయి. అయితే రాను రాను అది క్షీణించి పోయింది.

"కాలం పోకడను ప్రజలు గ్రహించాలి; దేశం పైకి వెళ్ళాల్సిన దృష్టిలోపెట్టుకొని సృజనాత్మకమైన ఆలోచనాశక్తిని పెంపొందించుకోవాలి. ఈ సందర్భంలో పాతపాఠాలనే వల్లెవేయడంవల్ల ప్రయోజనంలేదు. కొత్తి పాఠాలను నేర్చుకున్నప్పుడే ప్రజలు ముందుకు సాగగలరు.

"ప్రతి సమస్యకొక్కు ఫలితం లేలా ఉంటాయో ప్రజలు గ్రహించి నిలిగి ఉండాలి. లేకపోతే ప్రమాదం తప్పదు."

ఆక్కడున్న విద్యార్థులను ఉద్దేశించి నెహ్రూ ఇలా అన్నారు:

"దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యల్ని మీరు అవగాహనచేసుకోవాలి. నిశ్చలవిద్యాలయాలకు మీరు రావడంలో ఉద్దేశం ఇదే."

సోవియట్‌లో ఇటీవలి ఘటనలను గురించి ప్రస్తావించారు. నినాదా లివ్వడంవల్ల పనేమీ జరగదని రష్యన్లు గ్రహించారన్నారు. "కాని, సులభాలకోసం వారివంకచూచే వారు మాత్రం నినాదాలను పట్టుకొనే ఇంకా వేలాడుతున్నారే"ని అన్నారు.

అణు, హైడ్రోజన్ బాంబులను కనిపెట్టడం ప్రపంచ రాజకీయాల్లోనూ, ఆర్థిక వ్యవహారాల్లోనూ పెద్ద మార్పు తెచ్చిందన్నారు.

"మనంకూడా మన దృక్పథాన్ని మార్చుకోవాలి. లేకపోతే వెనకబడిపోతాము," అని అన్నారు.

ఈ భవనాల ప్రారంభోత్సవం చేయడంలోపాటు, విజ్ఞాన మందిర్ భవనానికి శంకుస్థాపనకూడా నెహ్రూ చేశారు.

కొత్తని, పిల్లలేని యుల పుస్తకోత్సాహంతో ఫ్యాక్టరీని కట్టించి కోవడం కాకుండా, ఈ బ్రిటిష్ కంపెనీయే దానిని పూర్తిగా నిర్మించి భారతప్రభుత్వానికిఅప్పగించేస్తుందనీ.

యుద్ధ నివారణకు అవకాశాలు

హనోయిసభలో మికోయాన్ ప్రసంగం

హాంకాంగ్, ఏప్రిల్ 3

"వలస సామ్రాజ్యవాద విధానాలు చాల అపాయకరస్థితిలో, నేలకూలుతున్నాయి. నేటి ప్రపంచంలో పరిత్రాణక ప్రాముఖ్యతలను పరిష్కారాలో ఇదిబెటర్" అని హనోయ్‌లో జరిగిన గొప్ప బహిరంగ సభలో ప్రసంగిస్తూ సోవియట్ ఉపప్రధాని మికోయాన్ అన్నారు. వీరి ఉపన్యాసాలను రేడియో ప్రసారం చేసింది. (ఈ సభ వార్తను నిన్ననే ప్లస్తుంగా ఇచ్చాం—సం)

"భారత మహాప్రజలు, బర్మా, ఇండోనేసియా, ఈజిప్ట్ మొదలైన ముఖ్యదేశాల ప్రజలు వలసపాలనను అంతి మొందించుకొని, ఇప్పుడు తమ తమ స్వాతంత్ర్యాన్ని పటిష్టంచేసుకుంటున్నారు; వలసపీడనకింద పరాధీనతలోనూ ఇంకా కుములుతూన్న దేశాల విమోచనోద్యమాలకు తోడ్పడుతున్నారు" అని మికోయాన్ అన్నారు.

"ఇదేకాకుండా అనేకరాజ్యాలు సోషలిస్టు దేశాలుగా ఆవిర్భవించడమూ, ప్రపంచంలో ఒక సువిశాల శాంతిమండలం ఏర్పడడమూ, ప్రపంచ మంతటా శాంతికాముకశక్తులు బలపడి పెరిపొందడమూ మొదలైన మహత్తర విషయాలు ఎన్నో జరిగాయి. ప్రస్తుతయుగంలో యుద్ధాన్ని నివారించేందుకు వీటన్నిటి ఫలితంగా ఖచ్చితమైన అవకాశాలు అప్పుడేవీర్పడ్డాయి" అని మికోయాన్ అన్నారు.

వియత్నామ్ పరిస్థితులను గురించి ప్రస్తావిస్తూ "వియత్నామ్‌ని శాంతియుతంగా ఏకంచేసేందుకు అభివృద్ధి నిరోధకశక్తులు బుద్ధిపూర్వకంగా అవరోధాలు కలిగిస్తున్నాయి. 1954 లో జెనీవాలో జరిగిన ఇండోచైనా యుద్ధవిరమణ ఒడంబడికను అవి అప్పుడే భగ్నంచేశాయ"ని అన్నారు.

"సంరక్షణసంస్థ అయిన ఆగ్నేయాసియా సైనిక కూటమిలో దక్షిణ వియత్నామ్‌ని పరిలంగా ఇరికించుకోవాలంటే ఈ అభివృద్ధి నిరోధక వర్గాలకు ఉన్న మార్గం ఇదొక్కటే" అని విమర్శించారు.

ఇంకా ఇలా అన్నారు:

"ఆగ్నేయాసియా సైనిక కూటమి లాంటి దురాక్రమణ కూటములు ఆసియాప్రజల భద్రతకూ, ప్రపంచ అంతటి భద్రతకూ తీవ్రమైనప్రమాదం కలిగిస్తున్నాయి. ఆసియాలో ఆర్థికంగా వెనకబడివున్న దేశాలను కొత్తి రూపాల్లో అణగదొక్కడానికి సామ్రాజ్యవాద, వలసపీడక దేశాలచేతుల్లో ముఖ్యమైన సాధనాలుగా ఈ కూటములు ఉపయోగపడేలా చేయడానికి వాటి నిర్మాణానికి ప్రధానంగా బాధ్యులయినవారు అప్పుడే పథకాలు అమలుచేస్తున్నారు."

దామూలూములో మయోశా సంఘం స్థాపన

దామూలూము, ఏప్రిల్ 2

విజయవాడ తాలూకా దామూలూములో గతనెల 28న చేసిన మహిళా సంఘం స్థాపించబడింది. అధ్యక్షురాలుగా శ్రీమతి కనుకళ పిచ్చమ్మ గారు, కార్యదర్శిగా శ్రీమతి బోయ సరోజినీదేవిగారు, కార్యవర్గ సభ్యులుగా శ్రీమతి కొండాబోయిమ్మ, కామయ్యమ్మ చిలకమ్మగార్లు ఎన్నికయ్యారు. తాలూకా మహిళాసంఘ కార్యవర్గాన్ని శ్రీమతి వేములపల్లి పుణ్యావతిగారు నుహేశాసంఘ ఆశయాలను వివరించారు.

కేంద్ర జల విద్యుత్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ కన్వార్ సెయిన్ ఉంగళిగాంనాడు బొంకాడ్ బయలు దేరి వెళ్ళారు.

ఆల్జీరియాలో ప్రాన్సు విధానాలు

నెహ్రూ ఆమోదించారనడం నిజం కాదని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

ప్రధాని నిజేశంలో విదేశాంగమంత్రి పినేతో జరిపిన చర్చలలో తాను జరపిన సూచ్ర తింపులలో ప్రధాని నెహ్రూ ఉత్తర రాష్ట్రీయ వ్యవహారాల్లో ప్రధానిచారి యిబ్బందులను గుర్తిస్తూనే, ఆల్జీరియా సమస్యను ఆల్జీరియా ప్రజల అభీష్టానికి అనుగుణంగా, త్వరగా పరిష్కరించ వలసిన అవసరం ఉంది అని కూడా నెహ్రూ అన్నారని భారత విదేశాంగశాఖ ప్రతినిధి నేడు వెల్లడించారు.

భారత ప్రధాని నెహ్రూ ఫ్రెంచి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తాను ఆమోదిస్తున్నట్లు ప్రధాని నెహ్రూ పినేతో చెప్పారని ఫ్రెంచి ప్రధాని మోలెకు పారిస్‌లో ఒక అమెరికన్ విలేఖరితో అన్నమాటలను ఖండిస్తూ ఆయన ఆలా అన్నారు.

మోలెకు చెప్పినదినిజంకాదన్నారు.

పినే ఫ్రీవచ్చినప్పుడు, ఉత్తర రాష్ట్రీయ సమస్యతోసహా కొన్ని సమస్యలనుగురించి నెహ్రూ ఆయనతో చర్చించారని ఆయనవర్గాలు తెలిపారు. మొరాకో, ట్యునీషియా సమస్యలు పరిష్కార సుయినందుకు నెహ్రూ సంతృప్తి వెలిబుచ్చారని, ఆల్జీరియాలోని తీవ్రపరిస్థితుల పట్ల ఆందోళన తెలిపారనీ అన్నారు. ఆల్జీరియాలో 15 లక్షలనుండి యూరోపియన్లు నివసిస్తున్న కారణంగా ఆ సమస్యా పరిష్కారం విషయమై చర్చిన చిక్కునిపినే వివరించారనీ, ప్రధాని నెహ్రూ ఈ చిక్కును అర్థంచేసుకున్నారనీ, కానయితే ఆల్జీరియా ప్రజల జాతీయ వాంఛలకు అనుగుణంగా ఆ సమస్యను త్వరగా పరిష్కరించి వలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారనీ ఆయన వివరించారు.

తూర్పుగోదావరిలో ధాన్యం, నిల్వ ధరల పెరుగుదలకు ముఖ్యకారణమైందని వివరణ

కర్నూలు, ఏప్రిల్ 3

తూర్పుగోదావర్జిల్లాలో గ్రామాలు, స్టాక్‌పాయింట్లు ముందు ముందు ఇంకా ధరలు పెరుగుతాయనే ఆశతో ధాన్యాన్ని, బియ్యాన్ని నిల్వచేశారని, అక్కడ ధరల పెరుగుదలకు ఇదే ముఖ్యకారణమైనట్లు తెలిసిందని ఆంధ్ర ప్రభుత్వ సమాచారశాఖవారు ప్రకటించారు.

ధాన్యం కొనుగోలుదాయలను ఎన్నుకొని, వారిని వీజంట్లుగా నియమించే పని తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో పూర్తి అయిందని, తక్కిన జిల్లాలలో ఆ పని వడివడిగా సాగుతున్నదని తెలియజేశారు. ధరలు పడిపోకుండా నిలబెట్టే పథకంలో పేర్కొన్న ధరలకంటె ఈ జిల్లాలలో ధరలు చాల ఎక్కువగా వున్నాయన్నారు.

WANTED

Wanted Tea Salesmen having previous experience please apply to:

B. P. HONAGUDI Gadag

బహుమతి

నరసింహారావు అనే నా కుమార్తె మతి స్థిమితంలేక 1-4-56 రాత్రి గుంటూరుజిల్లా హొన్నూరు స్టేషనులో తప్పిపోయినాడు. వయస్సు 45. నల్లగా, బక్కగా ఉంటాడు. ఎడమ కన్ను లేదు. కాకిచొక్కా—పట్టియిచ్చినవారికి తగిన బహుమతి యివ్వగలను.

— ఘంటా అప్పయ్య,
ఘంటావారి వీధి, తెనాలి.

4 పవారం పశ్చిమపట్నం - ప్రభాత్
3 పవారం విజయవాడ - మారుతి
2 పవారం విజయనగరం - మినర్వా
విజయయాత్ర సాగిస్తున్న
వి. ఆర్. ఫిలింస్‌వారి

ఫ్రెండ్ (హిందీ)

తప్పకచూచి ఆనందించండి! —నవయుగ

ఉగాది విడుదల!

కట్టమిచ్చుటుండేనే గాని కన్నియలకు వరుడే రాడు!



యూట్యూబ్ నిర్మించిన

అరబ్ (హిందీ)

నళినీజయవంత్, ఉపాకిరణ్, రాజేంద్రకుమార్, జుల్ విలాని
డైరెక్షన్: జియాసరాది

యీ చిత్రంలో చూడండి

—నవయుగ

ఉపాధ్యక్షుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కాట్రగడ్డ రాజగోపాలరావు—ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, లేనింగ్‌హాంపేట, విజయవాడ. సంపాదకవర్గం:— మోటూరు హనుమంతరావు, [అధ్యక్షులు] కంఠంపాటి సత్యనారాయణ